ఆంధ్రపత్రిక దినపత్రిక
1—8—74 నుండి చందా రేట్లు

	విజయవాడ	పోస్టుద్వారా
దినపత్రిక	— 0—25 పైసలు	
సంవత్సరమునకు —	రు. 88—00	95—20
ఆరుమాసములకు—	రు. 44—00	47—60
3 మాసములకు—	రు. 22—50	24—30
1 మాసమునకు—	రు. 7—50	—

ఉదయం

విజయవాడ
బుధవారం
27—10—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 202
పుటలు : 4
వెల : 25 పైసలు

ఆల్విన్స్ రిఫ్రిజిరేటర్స్
మీ కొని మీ ఇంటిని ఆనందమయం చేసుకోండి.
మన్నిక ఎక్కువ, ధర్చు తక్కువ.
వివిధ సైజులలో లభించును.
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
(H. O.) లిమిటెడ్, విజయవాడ—10.
బ్రాంచీలు: వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు & గుంటూరు.

కొన్ని రంగాలలో పరపతిపై కంట్రోళ్లు సడలింపు: కేంద్రప్రభుత్వం పరిశీలన

"దసరా మామూళ్ళ పుణ్యమాని ఈ నెల అడ్వాన్సు అక్కర్లేదు సార్!"

మద్రాసు, అక్టోబరు 26 : పరపతికి సంబంధించి ప్రస్తుతం వున్న కంట్రోళ్లను కొన్ని కొన్నింటికి సడలించే విషయం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో వున్నది.

రమణీయాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధినే డిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో తాము నిన్న చర్చలు జరిపినట్లు, ఆయన ఈ విషయంపై స్పందించారని తెలిపారు.

నేకరణ కార్యకలాపాలకు సరపతి పరిమితిని ప్రస్తుతం వున్న 12 కోట్ల రూపాయలనుంచి 35 లేక 40 కోట్ల రూపాయలకు పెంచాలని తాము శ్రీ సుబ్రహ్మణ్యాన్ని అర్థించామని శ్రీ కరుణానిధి తెలియజేశారు.

ప్రభుత్వ రంగానికి, ఎగుమతి పరిశ్రమలకు సులభంగా ఇన్వాలని కూడా తాము కోరామని ఆయన చెప్పారు.

పెట్టుబడి సంస్థల అధిపతులతో సుబ్రహ్మణ్యం చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 26: కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు ఢిల్లీలో ప్రభుత్వ పెట్టుబడి సంస్థల అధిపతులతో బ్యూరాలివ్వడానికి సంబంధించి అవి అనుసరించే విధానాలు, వాటి పనరులు పరిస్థితి, సత్వర ఫలితాలనిచ్చే ప్రధాన పరిశ్రమలకు పెట్టుబడులు సంపాదించవలసిన అవసరం గురించి చర్చించారు.

కేంద్ర పరిశ్రమలు, పారిశ్రామిక శాఖా మంత్రి శ్రీ టి. ఎ. పై, వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ చటోపాధ్యాయ, రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ ఎస్. జగన్నాథన్, ఆర్థిక, పారిశ్రామిక, వాణిజ్య మంత్రిత్వశాఖల సీనియర్ అధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.

పనరుల పరిమితి దృష్ట్యా, సత్వరలాభాలను సంపాదించగల సంస్థల సహాయార్థం అందుబాటులో వున్న నిధులను వినియోగించేందుకుగాను కొద్దికాలంవరకు ప్రాధాన్యమివ్వదగ్గ పరిశ్రమల జాబితాను, పరిశ్రమల మంత్రిత్వశాఖ, ప్రణాళిక సంఘం రూపొందించాలని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించినట్లు విశ్వసించబడుతున్నది.

—:o:—

అత్యంత కీలక స్థాయిలో భుట్టో, బ్రెజ్‌నెవ్ చర్చలు

మాస్కో, అక్టోబరు 26: పాకిస్తాన్ ప్రధాని శ్రీ జుల్ఫికర్‌అలీ భుట్టోకు, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అధినేత శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్‌ల మధ్య ఇక్కడ సంప్రతింపులు ఇది వరకు ఎన్నడూ లేనంత అత్యంత కీలకమయిన స్థాయిలో జరిగాయని సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ గతరాత్రి ప్రకటించారు.

సోవియట్ ప్రధాని గౌరవార్థం పాకిస్తానీ నాయకుడు విందు చేసినప్పుడు శ్రీ కోసిగిన్ పై వ్యాఖ్య చేసినట్లు పాకిస్తానీ వర్గాలవారు చెప్పారు.

పాకిస్తాన్, సోవియట్ యూనియన్‌ల మధ్య విస్తృత సహకారం వున్నట్లు శ్రీ బ్రెజ్నేవ్‌తో చర్చలు జరిపిన సమయంలో శ్రీ భుట్టో గమనించారని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది. శ్రీ కోసిగిన్, శ్రీ బ్రెజ్నేవ్‌లతో శ్రీ భుట్టో జరిపిన చర్చల సారాంశం ఏమిటో వెల్లడి కాలేదు. అయితే ఇరుగు పొరుగు దేశాలతో పాకిస్తాన్ సంబంధాల గురించి, పాకిస్తాన్‌కు రష్యా సహాయం గురించి బహుశా పరిమితమయిన సైనిక సహాయం గురించి వారు ప్రధానంగా చర్చించి వుంటారని పరిశీలకులు భావిస్తున్నారు.

దక్షిణాసియాకు సుస్థిరమయిన శాంతి మండలంగా రూపొందించడానికి రష్యా సుముఖంగా వున్నదని యిలాంటి పరిమాణంవల్ల ఆ ప్రాంత ప్రజలు తమ కృషిని సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల అభివృద్ధి పైకేంద్రీకరించడానికి వీలవుతుందని శ్రీ బ్రెజ్నేవ్ శ్రీ భుట్టోతో చెప్పినట్లు టాస్ వార్తాసంస్థ వెల్లడించింది.

శ్రీ భుట్టో నిన్న మధ్యాహ్నం శ్రీ బ్రెజ్నేవ్‌ను కలుసుకొన్నారు. టాస్ పంపిన వార్తలో ఆసియా సమిష్టి భద్రతకు రష్యా ప్రతిపాదించిన పథకం గురించిగాని దక్షిణాసియాను అణ్వస్త్ర రహిత మండలం చేయాలన్న పాకిస్తాన్ విజ్ఞప్తి గురించిగాని ఎక్కడా ప్రస్తావన జరగలేదు.

దక్షిణాసియాలోని దేశాలు చేస్తున్న ప్రయత్నాలు పుణ్యమా అని ఆ ప్రాంతం మంచి ఇరుగుపొరుగు సంబంధాలు, పరస్పర సహకారంతో కూడిన నవశకం ఆరంభమయినదని శ్రీ బ్రెజ్నేవ్ శ్రీ భుట్టోతో అన్నట్లు టాస్ తెలిపింది.

ఉపఖండంలో మామూలు పరిస్థితిని పునరుద్ధరించడానికి నిర్మాణాత్మకంగా తోడ్పడినందుకు శ్రీ భుట్టో సోవియట్ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపినట్లు టాస్ పేర్కొన్నది.

శ్రీ భుట్టో ఈవేళ ఇక్కడ నుంచి వెహరాన్ వెడుతున్నారు.

భుట్టో ప్రతిపాదనలపట్ల సోవియెట్ నిర్లిప్త వైఖరి

మొన్న రాత్రి క్రెమ్లిన్ విందులో జరిగిన సంభాషణలను పరిశీలిస్తే సోవియట్, పాకిస్తాన్ అధినాయక చర్చలు ముందుగా వూహించిన రీతిలోనే ప్రారంభమయినట్లు కన్పిస్తోంది. అయితే పాకిస్తానీ ప్రధాని శ్రీ జుల్ఫికర్‌అలీ భుట్టోకు ఆరంభంలో కొంత నిరాశ ఎదురయినట్లుగా వుంది. దక్షిణాసియాను అణ్వస్త్ర రహితమండలం చేయాలని పాకిస్తాన్ విజ్ఞప్తి గురించిగాని ఎక్కడా ప్రస్తావన జరగలేదు.

దక్షిణాసియాలోని దేశాలు చేస్తున్న ప్రయత్నాలకు సోవియట్ నాయకులు ఎలా స్పందిస్తారో అన్న విషయం పరిశీలనలో వున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

అబ్దుల్లా ఢిల్లీ పయనం

శ్రీనగర్, అక్టోబరు 26 : షేక్ అబ్దుల్లా నేడు యిక్కడనుంచి విమానంలో ఢిల్లీ వెళ్లారు. ఆయన అక్కడ రెండురోజులపాటు వుంటారు.

షేక్‌అబ్దుల్లా చిరకాల సన్నిహితురాలు, మిత్రురాలయిన కుమారి మృదులా సారాభాయ్ అస్వస్థకారణంగా ఆయన ఢిల్లీ వచ్చారని పబ్లిసైట్ ఫ్రంట్ అధినేత మీర్జా ఆఫ్జల్ బేగ్ తెలిపారు.

కుమారి సారాభాయ్ ప్రస్తుతం ఢిల్లీలోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

విజయవాడలో పోలీసు కంట్రోలు రూంకు ఐ. జి. శంకుస్థాపన చేస్తున్న దృశ్యం.

విజయవాడలో అధునాతన పోలీస్ కంట్రోల్ రూమ్

— సలాంఖాన్ శంకుస్థాపన

విజయవాడ, అక్టోబరు 26 : రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలలో అధునాతన పోలీసు కంట్రోల్ రూమ్‌ల ఆవశ్యకతను గురించి రాష్ట్ర పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుల్ సలాంఖాన్ నేడిక్కడ నొక్కి చెప్పారు.

విజయవాడలో ఫైర్ సర్వీస్ స్టేషన్‌ను ఎదురుగా వున్న స్థలంలో రు. 1.48 లక్షల ఖర్చులో నిర్మించ తలపెట్టిన కొత్త కంట్రోల్ రూమ్‌కు శ్రీ సలాం ఖాన్ శంకుస్థాపనచేస్తూ, ప్రమాదం, లేదా సంఘటన గురించి తెలిసిన తర్వాత అక్కడికి పోలీసులు శీఘ్రంగా చేరడం సామర్థ్యానికి కొలబద్ద అని పోలీసులకు తెలిపారు. విజయవాడ ఎప్పుడూ పెరుగుతున్న పట్టణమని, వచ్చే 10 నుంచి 15 ఏళ్ల వరకు ఈ పట్టణం అవసరాలను కొత్త కంట్రోల్ రూమ్ నిర్వర్తిస్తుందని ఆశ వ్యక్తంచేశారు. గుంటూరు, కర్నూలు పట్టణాలలో కూడా ఇలాంటి అధునాతన కంట్రోల్ రూమ్‌లు నెలకొల్పే విషయం పరిశీలనలో ఉన్నట్లు పోలీసు అధికారి ప్రకటించారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఆందోళన సమయంలో డ్యూటీలో ఉండి మరణించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రీ శ్రీరామమూర్తి వారసులకు శ్రీ ఖాన్ రు. 10 వేలకు చెక్కును బహూకరించారు.

గుంటూరులోని సెంట్రల్ రెంజి పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సైదుల్లా ఖాన్ స్వాగతం చెపుతూ, ఈ కొత్త కంట్రోల్ రూమ్‌లో ప్రజల సౌకర్యార్థం ఒక సమాచార కేంద్రం కూడా ఉండగలదన్నారు.

కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ అధ్యక్షతవహించారు. ప్రస్తుత కంట్రోల్‌రూమ్‌లు వున్నది అడ్డిఖిల్లా అని, సైనిక పెట్రోలింగ్‌కు ప్రక్కన ఉండటం ప్రమాదకరమని, ఆంధ్ర ఆందోళన సమయంలో ఈ బంకర్సు తగలబెట్టగలమని ఆందోళకారులు హెచ్చరించారని, ఈ కంట్రోల్ రూమ్‌ను సురక్షితమైన ప్రదేశానికి తరలించాలన్న ప్రతిపాదన హర్షణీయమని అన్నారు.

కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హెచ్.జి.దొర నివేదిక పఠించారు. పట్టణ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ వి. రామచంద్రరావు సందర్శన సమర్పణ చేశారు.

—:o:—

40 లక్షల ఏండ్లనాటి ఆదిమానవుని దవడ ఎముక: ఇతియోపియాలో లభ్యం

అడిస్‌అబాబా, అక్టోబరు 26: సుమారు ఇతియోపియాలో దాదాపు 40 లక్షల సంవత్సరాల నాటి మానవుని దవడ ఎముక దొరికింది. ఆది మానవుల గురించి భవిష్యత్తులో ఆధునిక సిద్ధాంతాలు మారేందుకు, మార్పు చెందే అవకాశం కన్పిస్తోంది.

అడిస్‌అబాబాకు 600 కిలోమీటర్ల దూరంలో హోల్లో రాష్ట్రంలోని హాదార్ జిల్లా ఈ దవడ ఎముక దొరికింది. ఇది ప్రస్తుతం కొత్తగా వున్న ప్రదేశం కలిగి స్వరూపం గల మానవుని దిగువ దవడ ఎముకను పోలివుంది. ఇప్పుడు అసలు మానవుని దవడ ఎముక కూడా లభించడం వల్ల తూర్పు ఆఫ్రికాలో 30, 40 లక్షల సంవత్సరాల క్రితం కొత్త స్వరూపం గల మానవుడు, మానూలు మానవుడు కలిసిమెలిసి జీవించేవారని అనుకోవలసి వస్తోంది. పరిశోధనాలయాలలో జరిగే పరిశోధనల వల్ల ఈ విషయం నిర్ధారణ అయితే ఆదిమానవుని గురించి మరిన్ని వివరాలు వున్న అన్నిసిద్ధాంతాలు మారేటట్లు తేలి పోతుంది.

హాకీ ఆట ద్వారా భారత్, పాకిస్తాన్‌ల మైత్రీ సంబంధాల పెంపుదల: ప్రధాని ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబరు 26: భారత్, పాకిస్తాన్‌ల మధ్య మైత్రి సంబంధాలను పటిష్టం చేయడంలోను, పెంపొందించడంలోను హాకీ ఆట విశేషంగా తోడ్పడగలదన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ వెలిబుచ్చారు.

ఆసియా హాకీ జట్టు నాయకుడు కర్నల్ ఎ. ఐ. ఎస్. దారానేటి ఉదయం ఇక్కడ ఆసియా జట్టులోని ఆటగాండ్రను తనకు పరిచయం చేసినప్పుడు ప్రధాని ఆ విధంగా అన్నారు. ఆసియా హాకీ జట్టు ప్రయోగాన్ని కొనసాగించడానికి శాయశక్తులా కృషి జరగగలదని కూడా ప్రధాని హామీ యిచ్చారు.

ఈ విషయాలను ఆ తర్వాత కర్నల్ దారా పి. టి. ఐ. విలేఖరికి తెలియజేశారు.

భారత్, పాకిస్తాన్‌ల ప్రధానమంత్రుల ఆశీర్వాదంతో ఆసియా హాకీ జట్టు ఏర్పాటయినదని రెండు దేశాల ప్రజల మధ్య వున్న మచ్చలేకమయిన సుహృద్భావం ఈ జట్టు పర్యటన మూలంగా ప్రజ్వరిల్లడంగా వ్యక్తమయిందని తాను శ్రీమతి ఇందిరాగాంధికి తెలియజేశానని కర్నల్ దారా అన్నారు.

ప్రపంచ విఖ్యాత హాకీ ఆటగాడు ధ్యాన్‌చంద్ కూడా ఆసియాజట్టు పరిచయ కార్యక్రమానికి హాజరయినారు.

వివిధ దేశాలను సన్నిహితం చేయడంలో సింగ్‌పాంగ్ ప్రముఖపాత్ర వహించినప్పుడు "హాకీ దవుత్యం" కూడా భారత పాకిస్తాన్‌ల మధ్య ఇతోధికమయిన సత్సంబంధాలను సాధించగలదనడంలో తనకు ఎలాంటి సందేహం లేదని కర్నల్ దారా భారత ప్రధానికి చెప్పారు.

తొలుత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆసియా జట్టుతోను, భారత్ హాకీ జట్టుతోను విడివిడిగా ఫొటో తీయించుకున్నారు.

దేశ విభజనకు పూర్వం కర్నల్ దారా ధ్యాన్‌చంద్ నాయకత్వంలో హాకీ ఆడారు. వారిరువురు తిరిగి యిప్పుడు కలుసుకొన్నపుడు యిద్దరు ఎంతగానో చలించిపోవడం కన్పించింది.

భారత్‌లో అణుశక్తి కార్యకలాపాలపై తనిఖీ: సమితిలో స్వీడన్ సూచనకు ఢిల్లీ తిరస్కృతి

న్యూయార్క్, అక్టోబరు 26 : భారత్ తన అణుశక్తి కార్యకలాపాలన్నింటిని అంతర్జాతీయ అజమాయిషీ క్రింద వుంచాలని, నిన్న సమితి రాజకీయ జనసంఘంలో స్వీడన్ చేసిన సూచనను భారత్ తిరస్కరించింది.

భారత ప్రతినిధి శ్రీ బి. సి. మిశ్రా మాట్లాడుతూ భారత్ జరిపే అణుశక్తి కార్యక్రమాలు శాంతి ప్రయోజనాలకు సంబంధించినవని నొక్కి చెప్పారు.

కెనడా ప్రతినిధి విలియం బార్టన్ మాట్లాడుతూ అణ్వస్త్రాల వ్యాప్తివల్ల మానవాళికి వినాశకర ఫలితాలు రాగలవని అణ్వస్త్ర దేశాలు గుర్తించాలని, సమితి ఎంతగా కృషిచేస్తున్నప్పటికీ ప్రపంచంలో అణ్వాయుధాల పరిమితి కాకపోగా రోజు రోజుకు పెరిగిపోతున్నదని ఆందోళన ప్రకటించారు.

కొన్నిచోట్ల శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి పరీక్షలు జరుపుతున్నట్లు ప్రకటిస్తున్నారని, వీటి విషయంలో అనుమానం రాకుండా వుండేందుకు అంతర్జాతీయ తనిఖీ వుండడం అవసరమని బార్టన్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో సమైక్యత ఉంటేనే దేశంలో సమైక్యత: ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 26 : దేశంలో సమైక్యత పురిపుష్టి చెందాలంటే ముందుగా రాష్ట్రంలో సమైక్యత వృద్ధి చెందాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు యిక్కడ ఉద్ఘాటించారు.

నగరంలోని కేశవ స్మారక పాఠశాల ఆవరణలో యీ నెల 23 నుంచి అఖిలభారత తెలుగుబాలల మహోత్సవం ముగింపు సమావేశంలో ముఖ్యమంత్రి నేటి సాయంత్రం ప్రసంగిస్తూ రాష్ట్ర సమైక్యత వృద్ధి చెందటానికి రాష్ట్రంలో తెలుగు భాషను అధికారభాషగాచేయడంజరుగుతోందనిఅన్నారు.

ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి శ్రీ కోదాటిరాజమల్లు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ యిప్పుడు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులను చూస్తుంటే భవిష్యత్తులో సమస్యలతో ఎలా పోరాడగలరు అన్న భయం కలుగుతోందని పిల్లలకు చిన్నప్పటినుంచి క్రమశిక్షణను నేర్పవలసిన బాధ్యత తల్లిదండ్రులపైనే గాక యితర పెద్దల పైనా ఆధారపడివున్నదన్నారు.

బాలబాలికల నికాపాటికి కృషి చేస్తున్న శ్రీ న్యాయపతి రాఘవరావు, శ్రీమతి రామేశ్వరి (రేడియో అన్నయ్య, అక్కయ్య)లను ముఖ్యమంత్రి అభినందిస్తూ యీ ఉత్సవాలకు దేశంలోని అనేక ప్రాంతాల నుంచి తమ పిల్లలను వెంటపెట్టి తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీన్యాయపతి రాఘవరావు, శ్రీమతి రామేశ్వరిలకు ముఖ్యమంత్రి, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి సి. లక్ష్మీదేవి జ్ఞాపిక పత్రాలు అందజేసి సన్మానించారు. అనేక బాలసంఘ సంఘాలవారు రేడియో అన్నయ్య అక్కయ్యలను పుష్పమాలలతో సత్కరించారు.

బాలసంఘ సంఘాలవారికి శ్రీ వెంగళరావు ప్రశంసా పత్రాలను సమర్పించారు.

శ్రీ రాజమల్లు తమ అధ్యక్షోపన్యాసంలో బాలల జాతీయత దేశభక్తి అయినప్పుడు కొరవడగా వున్నదని ఈరాష్ట్రంలోనే అనేకమంది పిల్లలలో కలుగజేయవలసిన బాధ్యత తల్లిదండ్రులలోనే యున్నా వున్నదని అన్నారు. దేశంలో అనేక ప్రాంతాలకు పిల్లలను పంపితే తమకు మనవాళ్లు తెలుసుకోవటమే గాక సమైక్యత వృద్ధి కాగలదని అయన చెప్పారు.

అధికార భాషా సంఘం అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ తలిదండ్రులు తమ పిల్లలకు తెలుగు భాషను సుస్థిరం చేయాలని యిటువంటి కార్యక్రమాల ద్వారానే తెలుగుభాష అభివృద్ధి చెందగలదని అన్నారు.

మొదట్లో రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అతిథులకు స్వాగత మిస్తూ వచ్చే ఉగాదికి జరిగే ప్రపంచ తెలుగు మహాసభకు యిప్పుడు జరిపిన అఖిల భారత తెలుగు బాలల మహోత్సవంనాంది అన్నారు. నవంబర్ 21 నుంచి రాజధానిలో అంతర్‌భారత సంఘం ఆధ్వర్యాన బాలానందం సమావేశం నాలుగు అయిదు రోజులపాటు జరుగుతుందని విద్యామంత్రి తెలిపారు.

మంత్రి శ్రీ భాట్టంశ్రీరామమూర్తి వేదికపై ఆసీనులయ్యారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ న్యాయపతి రాఘవరావు శ్రీమతి రామేశ్వరిగారలు కృతజ్ఞతలు తెలుపుతూ యీ సన్మానంయావత్ భారతంలోని బాలబాలికల తల్లిదండ్రులకు జరిగినట్లే తాము భావిస్తున్నామని, బాలల జరిగింది. ముద్రాసులోని కొందరు వర్తకులు, ఆంధ్రప్రదేశ్‌లోని యితర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు.

దాడులు జరుపుతున్న అధికారుల ప్రవర్తనపై దర్యాప్తునకు విజ్ఞప్తి

రాయ్‌పూర్, అక్టోబరు 26: సెంట్రల్ ఎక్సయిజు, ఆదాయం పన్ను, పోలీసు శాఖలకు చెందిన కొంతమంది అధికారుల ప్రవర్తనపై సి. బి. ఐ. చేత దర్యాప్తు జరిపించాలని కోరుతూ మధ్యప్రదేశ్ విధాన్ సభలోని సి. పి. ఐ. వర్గం ఉపనాయకుడు శ్రీ సుదీర్ కుమార్ ముఖర్జీ ప్రధానమంత్రికి, కేంద్ర ఆర్థికమంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశారు.

శ్రీ ముఖర్జీ ఈ విషయాన్ని నేడిక్కడ విలేఖరులకు తెలియజేస్తూ సెంట్రల్ ఎక్సయిజు, ఆదాయం పన్ను శాఖల అధికారులు జరిపే దాడుల గురించి కొంతమంది అధికారులు ముందుగానే వేరస్తులకు సమాచారం అందజేస్తున్నారని అన్నారు.

రాయ్‌పూర్‌లో సెంట్రల్ ఎక్సయిజు అధికారులు 35 దాడులు జరిపారని, ఏ ఒక్క సందర్భంలోనూ అభ్యంతరకరమైన పత్రాలు గాని వస్తువులు గాని పట్టుబడలేదని, రెండు లాకర్లను అధికారులు శోధించారని ఒక రూపాయి, ఒక నెక్లెస్ మాత్రం వాళ్లకి దొరికిందని ఆయన చెప్పారు.

ఆదాయం పన్ను శాఖ దాడుల తతంగం కూడా యిదే విధంగా వున్నదని అధికారుల ప్రవర్తన గురించి సి. బి. ఐ. దర్యాప్తు జరిపించడం అవసరమని ఆయన పేర్కొన్నారు.

మద్రాసులో ఫరూక్ లొంగుబాటు

మద్రాసు, అక్టోబరు 26 : ఉమ్మర్ ఫరూక్ అనే వ్యక్తి నేడిక్కడ నగర పోలీసు కమిషనర్‌కు స్వయంగా లొంగిపోయాడు ఆర్థిక సంబంధమయిన నేరాలకుగాను శ్రీ ఫరూక్ అరెస్టుకు అంతరంగిక భద్రతా చట్టంక్రింద వారెంటు జారీ అయివున్నది.

రాష్ట్రంలో ఇంతవరకు 58 మంది దొంగ రవాణాదారులను, విదేశీ మారకద్రవ్యం విషయంలో అక్రమ లావాదేవీలు జరిపే వారిని అరెస్టు చేశారు.

బీహార్‌నుంచి బహిష్కరణకు ఉత్తర్వు జరిగితే ఉల్లంఘన

— జయప్రకాశ్ ప్రకటన

పైపూర్, అక్టోబరు 26 : బిహార్‌నుంచి తనను బహిష్కరిస్తూ ఉత్తరువు జారీ అయినట్లయితే ఆ ఉత్తరువును తాను ఉల్లంఘించగలనని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ నేడిక్కడ ప్రకటించారు.

తనకుకూడా బహిష్కరణఉత్తరువు రావచ్చునని పాట్నా నుంచి గతరాత్రి వర్తమానం అందినదని ఆయన అన్నారు.

అఖిల భారత సర్వ సేవా సంఘం అధ్యక్షుడు శ్రీ సిద్ధరాజఢడ్డా, ప్రొఫెసర్ ధాకూర్‌దస్ బాంగ్, శ్రీ నారాయణ్‌భాయ్ దేశాయ్, ఆచార్య రామమూర్తి గార్ల కోసం పోలీసులు వారంట్ చేశారని, ప్రొఫెసర్ బాంగ్, ఆచార్య రామమూర్తి గారలపై బహిష్కరణ ఉత్తరువు జారీ అయినదనీ వారిరువురిని తీసుకుని పోయారని కూడా తనకు వర్తమానం అందినదని ఆయన తెలిపారు.

నవంబర్ 4 న పాట్నాలో తాము నిర్వహించదలచిన పౌరహో ద్రష్ట్యా ఈ ఉత్తరువులు జారీ అవుతుండవచ్చునని ఆయనఅన్నారు.

సర్వోదయ నాయకుడు ప్రొఫెసర్ రామమూర్తిని, అఖిలభారత సర్వసేవాసంఘం కార్యదర్శి ప్రొఫెసర్ ధాకూర్‌దాస్ బాంగ్‌ను బిహార్ ప్రభుత్వం నిన్న బిహార్ నుంచి బహిష్కరించినట్లు పాట్నా నుంచి పి. టి. ఐ. వార్తా సంస్థ తెలియజేస్తోంది.

ముస్లింలీగ్ అధ్యక్షునిప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 26: బిహార్‌లో శ్రీ జయప్రకాశ్ నారాయణకు మంచి మద్దతు లభిస్తున్నదనీ, అక్కడ ప్రభుత్వం ప్రతిష్టంభనకు లోనయిందని భారతీయ ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం సులేమాన్ సేట్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

బీహార్ ఉద్యమాన్ని బలపరిచే సమస్యపై తమ సంస్థ యింకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, ఆయన చెప్పారు.

గంగానదిలో లాంచి మునక: పెక్కుమంది మృతి

ఢాకా, అక్టోబరు 26: మెఘ్న ఫరీద్‌పూర్ సమీపంలో గంగానదిలో ఒక మోటార్‌లాంచి ప్రమాదానికి లోనుకాగా 200 మంది మునిగిపోయారు. వీరిలో కొందరు ఈదుకుని ఒడ్డు చేరారు. అనేకమంది ప్రాణాలు కోల్పోయారని విశ్వసనీయవర్గాల సమాచారం చేరింది.

నర్సాపురం తాలూకాలో అతివృష్టి: ముసారి పైరుకు దెబ్బ

నరసాపురం, అక్టోబరు 26 : నాలుగు రోజులనుండి కురుస్తున్న అధిక వర్షాలవల్ల నరసాపురం తాలూకాలో పనమీదయున్న వేలాది ఎకరాల 'ముసారి' వరిపంట బాగా దెబ్బతిన్నదని రైతాంగం ఆందోళన చెందుతున్నారు.

క్రిందటివారం ముసారి బస్తా రు. 75 నుండి రు. 80 అమ్మగా తడుపులు కారణంగా ప్రస్తుతం కొనుగోలు ధర రు. 60 నుండి రు. 65 వరకు పడిపోయింది.

రుశ్యపురి, మల్లవరం ప్రాంతాల ముసారి వరి చేలపై నీరు ప్రవహిస్తూంది. చేలల్లో నీరుతీసేలోగా 'గొరికలు' అనే జలచరములు వరి కంకులు తినేస్తున్నందున యకరానికి 6 బస్తాలు కూడా మామూలు అవదని రైతాంగం నిష్ప్రయోజనపడుతున్నారు.

20 వ తేదీ నుండి 23 వ తేదీవరకు 85.8 మి. మీటర్ల వర్షం యీ ప్రాంతంలో పడింది.

ఉప్పుకారు ప్రాంతాలయిన కాళీపట్నం, శిరీషాలం, ముత్యాలపల్లి, తూర్పుతాళ్లు, లింగినబోయిన చర్ల మొదలైన కోస్తాతీర ప్రాంతాల్లో సకాలంలో వర్షాలు లేనందున, కాలువ శివారు భూములయినందున ఆగస్టు నెలలో పూడ్చులయినందునను యీ నాలుగురోజులువర్షాలువలన సగటున యకరానికి 8 బస్తాలు అవటం కూడా దుర్లభమే నని, యకరానికి పెట్టుబడి 23 బస్తాల కిమ్మతు అయిందని రైతాంగం అంటున్నారు.

ఈ తాలూకాలో గొంతేరు, సరిపెల్ల, దర్భరేవు, మురుగుకాల్వల మరమ్మతులు ప్రభుత్వం చేపట్టగలదని రైతాంగం ఆశిస్తున్నారు. యీ తాలూకాలో యీ సంవత్సరం రెండు పంటకు 54 వేల ఎకరాలు రోళ్లపాలు ఉంది. మురుగుకాల్వలమరమ్మతులు చేపట్టి 6 వేల ఎకరాలకు రోళ్లపాలు కాకుండా గ్రామాల రైతాంగం వ్యక్తపరచారు.

పశ్చిమ డెల్టాలో డ్రయినేజీ సమస్యలు రు. 6వ్వర కోట్లు, మామూలు కాలువలు రు. 1 కోటి 15 లక్షలు మురుగు కాల్వల మరమ్మతుకు ఖర్చయిందని చెప్పుకుంటారు.

కోట్లాది రూపాయలు ఖర్చు కాలేజీ కాల్లేరు, ఉప్పుటేరు త్రవ్వకం రాష్ట్ర డ్రైనేజి సెక్షనుండి ఖర్చుకాలేదని ప్రధాన మైన ఇతర మురుగుకాల్వల మరమ్మతులు ఆగిపోగలవని, అటుతంటి విస్తృత పథకాలు కేంద్రం చేపట్టవలసిందని రైతాంగం కోరుతున్నారు.

యీ ఖరీఫ్ పంటకు 'రెవ'మామాయనుండి 'రాయిలీ' ఇవ్వవలసిరిదిగా ఈ తాలూకా కోస్తా తీర ప్రాంత రైతాంగం ప్రభుత్వాన్ని కోరుతున్నారు. (స్వచ్ఛ)

రంగంపేట సమితిలో అధిక వర్షాలు

కాకినాడ, అక్టోబరు 26 : రంగంపేట పంచాయతి సమితి ప్రాంతములో అధిక వర్షాలవల్ల మూడువందల రహదార్లు, నీటిపారుదల కాలువలు పూర్తిగా పాడయినట్లు, వరి, పొగాకు, కర్ర పెండలం, చిరుధాన్యాలు, కంది, మిర్చి పైరులు దెబ్బతిన్నట్లు సమితి అధ్యక్షులు శ్రీ ఉండవల్లి వీరవెంకట లక్ష్మీ పతిరావు తెలియజేస్తున్నారు.

ఈ సందర్భంలో శ్రీ లక్ష్మీపతిరావు జిల్లా కలక్టరుకు సత్వర చర్యలు గైకొని, రహదార్లు, నీటిపారుదల సౌకర్యములు,మురుగు పరవాలని, చౌకడిపోల్ద్వారా ఆహార వస్తువులు సరఫరా చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో రెండు సంస్థలకు తగరం రేకు కోటా నిల్పివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 26 : గుంటూరులో తగరం రేకు డబ్బాలు తయారు చేసే మెటల్ ప్రెస్ వర్క్సుకు తగరం రేకుల సరఫరాను హైదరాబాద్‌లోని ప్రాంతీయ ఇనుము, ఉక్కు కంట్రోలర్ నిలిపివేశారు. అయిదు లక్షల రూపాయల విలువైన సుమారు 80 మెట్రిక్ టన్నుల తగరం రేకును ఆరు పటాసాల కాలంలో ఈ సంస్థ దుర్వినియోగం చేసినట్లు అనుమానించడం జరిగింది. ముద్రాసులోని కొందరు వర్తకులకు, ఆంధ్రప్రదేశ్‌లోని యితర ప్రాంతాలలోని వర్తకులకు ఈ సంస్థ సరుకు అమ్మినట్లు తెలియవచ్చింది

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. అశ్వయుజ శు. ద్వాదశి
1974 వ సం. అక్టోబరు 27 ఆదివారం
ఆది : శుద్ధ ద్వాదశి: తె.5.11, పూర్వాషాఢ: రా. 2.35, వర్జ్యం : ప. 7.34 మొదలు 9.09 వరకు.

1974 వ సం. అక్టోబరు 28 సోమవారం
సౌమ:శుద్ధ త్రయోదశి: 24.00ఉత్తరాభాద్ర రా. 4.16, వర్జ్యం : ప. 12.51 మొదలు 2.34 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఓరుమేయని యొనరించిన
పెనవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నది సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. అశ్వయుజ శు. ద్వాదశి :
ఆ దివారం

కొత్త చైతన్యమా ?

—:o:—

కేంద్ర ఆర్థికశాఖామంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం ఇటీవల మద్రాసులో చేసిన ప్రసంగం కొంత వివాదానికి కారణం అయింది. అప్పులు పుట్టటం కష్టం చెయ్యటానికి ప్రభుత్వంవారు అమలులోకి తీసుకువచ్చిన ఆంక్షలని తొలగించే అవకాశాలు తక్కువ అని ఆయనఅన్నారు. ఉన్న వనరులనే మరింత బాగా వినియోగం చేసుకొని "కృత్రిమ ధనా"న్ని చెలామణిలోకి తీసుకు రాకుండా చూడాలని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఉత్పత్తి నిలిచిపోగా డబ్బు మాత్రం అధికంగా మార్కెట్టులోకి వచ్చిందనీ, అది ఆశించాలి.

ప్రత్యేకించి వారికి వారిపిందని ఆయన స్పష్టంగా చెప్పారు. ఇది నిజంగానే చెప్పుకోతగిన ఒప్పుకోలు. కేంద్ర మంత్రి నాసిక్‌లో కరెన్సీ నోట్లు అచ్చువేసే ముద్రణాలయాన్ని పేర్కొనటంకూడా గమనించతగిన విషయం. మొత్తంమీద అధికారంలో ఉన్నవారు నేటి పరిస్థితులని కొంతవరకైనా అవగాహన చేసుకున్నారన్న సూచనలు కన్పిస్తున్నాయి మరొక కేంద్ర మంత్రి శ్రీ టి.ఎ పయి (పరిశ్రమలు, సివిల్ సప్లయి శాఖ) ఉత్పత్తిని పెంచే ధోరణులకి అడ్డు రాకూడదని ఒక ప్రసంగంలో అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పంపిణీ వ్యవస్థ సరుకులు సరసమైన వెలలకి అందుబాటులో ఉండేట్లుచూడాలని ఆయన అన్నారు. ఇటువంటి సూచనలని ఎవరూ కాదనలేరు. అయితే ప్రస్తుతం అమలులోఉన్నఅంశాలు, కంట్రోళ్ళు, మార్పులకి అడ్డువస్తున్నాయి. కొందరు నిపుణులు చెప్పినట్లు పంపిణీ పద్ధతులు మొత్తం జనాభాలో కొందరికిమాత్రం నిత్యావసర వస్తువులు సరసమయిన ధరలకి దొరుకుతున్నాయి. తీవ్ర దారిద్ర్యంతో బాధపడుతున్నవారికి ఇప్పటిరేషనుపద్ధతులు తోడ్పడటం లేదు. చిన్నఊళ్లలో వారికి రేషను వసతులు సరిగ్గా లభించటంలేదన్న ఫిర్యాదు అప్పుడప్పుడు విన్పిస్తూనే ఉంటుంది. ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి సంతృప్తికరంగా లేదని అంగీకరించనివారు ఎందరో ఉండరు. ఈ రంగంలో జరిగిన పెట్టుబడికి తగిన ఉత్పత్తి జరుగటంలేదు. ప్రభుత్వ యంత్రాంగం చాలాఎక్కువగా ఉండటంచేత ఉత్పత్తికి తోడ్పడని ఖర్చు కూడా చాలా ఎక్కువ అయిపోతోందని అధికారవర్గాలవారి ప్రకటనలే తెల్పుతున్నాయి. ఆర్థిక సంస్కరణలతోబాటు అన్ని రకాల వికేంద్రీకరణలని గురించీ వీరు ఆలోచించి భయపడకుండా అవసరమైన చర్యలు తీసుకొనగలరని ఆశించాలి.

ప్రజలసమస్యలపరిష్కారానికి ప్రభుత్వ కృషి : సుబ్రహ్మణ్యం వివరణ

తిరుపతి, అక్టోబరు 26 : ప్రజా జీవితంలో సమస్యలు ఎల్లప్పుడు ఉంటూనే ఉంటాయనీ, సమస్యలను ఒక్కసారిగా శాశ్వతంగా పరిష్కరించటం అసంభవమనీ, అవి అంతర్జాతీయ సమస్యలైనప్పుడు ఎప్పటికప్పుడు వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ఉండక తప్పదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇచ్చట అన్నారు.

తిరుపతిలో ఏర్పాటైన స్కూటర్ కార్ పరిశ్రమకు కేంద్ర మంత్రి నేడు ప్రారంభోత్సవం చేశారు. ప్రజలకు సౌభాగ్యవంతమైన జీవితం కలుగజేయడానికి, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తొలగించడానికి ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తున్నదనీ, సమాజంలో దుష్ట శక్తులను తొలగించడానికి ఎప్పటికప్పుడు తగు చర్యలను తీసుకొంటున్నదని కేంద్ర మంత్రి అన్నారు.

ప్రపంచంలో వివిధ దేశాల మధ్య పారిశ్రామికంగా గల తేడాలను శ్రీ సుబ్రహ్మణ్యం తమ ప్రసంగంలో ప్రస్తావించి కొన్ని దేశాలు—శాస్త్రీయ సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధించినందువలననే అవి పారిశ్రామిక వ్యవసాయ రంగాలలో గొప్ప ప్రగతి సాధించాయని మంత్రి అన్నారు. దేశ ప్రగతికి శాస్త్రీయ పరిజ్ఞానం అభివృద్ధి చెందటం అవసరం కాబట్టి యీ రంగానికి అధిక ప్రాధాన్యత యివ్వాలని కేంద్ర మంత్రి సూచించారు. పారిశ్రామికాభివృద్ధి అంటే విదేశాలనుండి నిపుణులను తీసుకువచ్చి, బ్రహ్మాండమైన పరిశ్రమలు స్థాపించటం మాత్రమే కాదనీ, దేశంలో మొదట చిన్న చిన్న పరిశ్రమలను స్థాపించి వాటిని అభివృద్ధి చేయటం కూడా పారిశ్రామిక ప్రగతి కాగలదని మంత్రి అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ జనిశెట్టి ప్రసంగిస్తూ కారు ధర తక్కువగా నిర్ణయించాలని పరిశ్రమ అధికారులను కోరారు. స్వయం ఉపాధి పథకం క్రింద పరిశ్రమలు అను నెలకొల్పే సాంకేతిక సిబ్బందులు అందజేసే సహాయం త్వరితంగా అందేటట్లు చూడాలని ఆయన కేంద్ర మంత్రితో విజ్ఞప్తి చేశారు.

స్కూటర్ కార్ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కృష్ణమనాయుడు ప్రసంగిస్తూ ముందు రెండు చక్రాలు మరియు ఒక చక్రం గల స్కూటరు తయారు చేశారో తెలిపారిగా తమ పరిశ్రమ నిర్మాణమైనదని తెలిపారు. రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ టి.వి.జి. శాస్త్రి కూడా సమావేశంలో ప్రసంగించారు. ఈ సంస్థ తయారు చేసిన లాల్ స్కూటర్ కారును తిరుపతి దేవస్థానం బహూకరించారు. ఆ కారును దేవస్థానం తరపున అధ్యక్షుడు శ్రీ అన్నారావు అందుకున్నారు. సభారంభంలో సంస్థ అధ్యక్షుడు సభికులకు స్వాగతం చెప్పారు. (స్వ.వి.)

కర్నూలు జిల్లాలో పేపరు మిల్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 26: కర్నూలు జిల్లాలో అట్టకాగితం (క్రాఫ్ట్ పేపరు) ముద్రణకు వినికివచ్చే కాగితం, వ్రాయడానికి వనికివచ్చే కాగితం తయారీ ఫ్యాక్టరీ నిర్మించడానికి సికింద్రాబాద్‌కు చెందిన శ్రీ వి. ఎల్. ఎన్. మధుసూధన్‌కు భారతప్రభుత్వం అనుమతి యిచ్చింది. అట్టకాగితం సాలుకు 9 వేల టన్నులు, మిగిలా కాగితం నాలుగున్నర వేల టన్నులు తయారు చేయగలుగుతుంది.

అన్నివర్గాలకు చెందిన సుమారు 245 మంది ఈ కర్మాగారంలో పనిచేస్తారు.

మోడురిసమస్య

కుంకలమర్రు కొరతలు

(10రూ.లు బహుమతిపొందినలేఖ)

నెయ్య గడప ఉన్న వూరు. వూళ్ళోకి గట్టి బండి రాలేనంత చిన్న రోడ్డు. ఇళ్లల్లో బుగాయిలలో నీరు రాదు. పెద్ద చెరువుకు నీరు లేదు.

ఏ. సరోజినీ, కుంకలమర్రు పోస్టు, పరిమా కారంచేడు, ఏరాల తాలూకా, ప్రకాశం జిల్లా.

పాలి టెలిఫోనులు

మా వూరి పోస్టాఫీసుకి టెలిఫోను వుంది. కాని ఎప్పుడూ చెడిపోతూ వుంటుంది. పై అధికారులు శ్రద్ధ తీసుకోవటం లేదు.

కె. ఆర్. అన్నపూర్ణ, విశాఖపట్నం, వి. ఆర్. సుబ్బారావుగారి కుమార్తె, పాలి, పిఠాపురం అంచెల, వి. గో. జిల్లా.

నాగభూషణంపురం సమస్య

మా వూరి ప్రాథమిక పాఠశాలగోడలు పూర్తి అయ్యాయి. పై కప్పు యింకా వేయలేదు.

చిట్టిపాటి రాజేంద్రబాబు, కంచర్లపాలెం, ఆర్. డి. వి. పోలుకొండ శివారు, నాగభూషణపురం, పైకిపురం తాలూకా, పిఠాపురం నియోజకవర్గం, తూర్పు గోదావరి జిల్లా.

ఆరవ అఖిల భారత తెలుగు రచయితల మహాసభలు-2

అక్టోబరు 19వ తేదీన ఉదయం కీ. శే. సంజీవయ్య స్మారక సభ కర్ణాటక రవాణామంత్రి శ్రీ కె. హెచ్. రంగనాథ్ అధ్యక్షతన జరిగింది. శ్రీ ఎ. చక్రపాణి స్వాగత వచనాలు పల్కారు. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు తమకు సంజీవయ్యకు గల పరిచయాలను వివరించారు. ఈ సందర్భంలో వెలువడిన కీ. శే. సంజీవయ్య స్మారక సంచికను ఆవిష్కరించారు.

"తెలుగు భాషా పరిణామం — నేటి అవసరాలు" అనే అంశంపై చర్చ ప్రారంభమైంది. ఈ సభ డాక్టరు దివాకర్ల వేంకటావధాని అధ్యక్షతన జరిగింది.

శ్రీ నాగిళ్ల గోపాల్ కృష్ణయ్య (అధికార భాషా సంఘాధ్యక్షులు) మాట్లాడుతూ—ఒక సమగ్రమైన నిఘంటువు అన్ని ప్రాంతాల వారికి అనుగుణంగా ఉండేట్లు వ్రాయబడాలని ఉద్ఘాటించారు.

అధ్యక్షుడు డాక్టరు దివాకర్ల వేంకటావధాని సమగ్రమైన నిఘంటువే కాక, వ్యాకరణ గ్రంథం కూడా ఒకటి అవసరమని చెప్పారు.

'ఆధునిక సాహిత్యం—ఎత్తుబడినిత' అను విషయంపై చర్చకు శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించారు.

శ్రీ ముళ్లపూడి, డాక్టరు తిరుపతిరావు సమావేశకర్తలుగా పాల్గొన్నారు.

ఈ సభను ప్రారంభిస్తూ శ్రీ దాశరథి, ఆధునిక సాహిత్యం విశ్వజనీనత ఎలా సాధించాలో చెప్పారు.

సర్వశ్రీ డాక్టరు కుసుమోదరరావు, వై. వేంకటేశ్వరరావు, పోలా (నగర సత్య నారాయణమూర్తి, శ్రీమతి కామిశెట్టి లక్ష్మీకాంతమ్మ ప్రభృతులు మాట్లాడారు.

శ్రీ దేవులపల్లి రామానుజరావు అభినందనలతో సభ ముగిసింది.

మధ్యాహ్నం 2.30 గంటలకు 'సినిమాలు—సాహిత్యం' అనే విషయంపై శ్రీ తాతినేని చలపతి అధ్యక్షతను సభ జరిగింది.

ఇతర భాషల్లో తెలుగు సాహిత్యంపై చర్చ ప్రారంభమైంది. దీనికి శ్రీ సోమంచి యజ్ఞన్న శాస్త్రి అధ్యక్షత వహించారు.

డాక్టరు సి. ఆర్. శర్మ తెలుగు తమిళ భాషల సన్నిహితత్వాన్ని, శిల్పరీతుల, మణిమేఖల గొప్పతనాన్ని వక్కాణించారు.

ప్రఖ్యాత చరిత్రకారులు శ్రీ కేసు పళ్ళి రామేశ్వరరావు తెలుగు—కన్నడ శాసనాలకు సన్నిహితత్వాన్ని, వాటిద్వారా చరిత్ర పరిశీలనకు కల్గిన సౌలభ్యాన్ని ఉదాహరణాత్మకంగా వివరించారు.

మరాఠీ తెలుగుకుగల సంబంధ బాంధవ్యాలను మలి సలుకల్లో సోమంచి యజ్ఞన్న శాస్త్రి వివరించారు.

కర్ణాటక సాహిత్య అకాడమీవారు తెలుగు రచయితలకు సాయంకాలం 4.30 గంటలకు అల్పాహారవిందు ఇచ్చారు.

సాయంత్రం 5.30 గంటలకు శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ అధ్యక్షతను తెలుగు, కన్నడ సంబంధాల సభ జరిగింది. ఆయన తెలుగు కన్నడ వైశిష్ట్యాలను ఉగ్గడించారు. మాజీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ నిట్టూరి శ్రీనివాసరావు 'కన్నడ తెలుగు సాహిత్యాల' నాటిబంధనేటివరకు గల సత్సంబంధాలను వివరించారు.

డాక్టరు బూదరాజు రాధాకృష్ణ 'భాషలపి' అను విషయంపై సుదీర్ఘమైన ఉపన్యాసం చేశారు.

డాక్టరు ఆర్. వి. యస్. సుందరం తెలుగు కన్నడ భాషలలోని జానపద సాహిత్య సన్నిహిత సంబంధాలను సోదాహరణంగా రెండుభాషల్లోని జానపద గేయాలను చక్కగా పాడి వివరించారు.

కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షులు శ్రీ జి. నారాయణ రెండుభాషల వైశిష్ట్యాన్ని సోదాహరణంగా వివరించారు.

చివరన శ్రీ అనంత కృష్ణశర్మ బహుభాషలు బహువిధంగా ఎట్లు ఉపయోగపడుతుందో— వాక్రి చెప్పారు.

(ఇంకావుంది)

రాష్ట్ర ప్రభుత్వం తన హెచ్చరికను నిర్లక్ష్యం చేసిందని బీహార్ గవర్నర్ విజ్ఞప్తి

బొంబాయి, అక్టోబరు 26 : బీహార్‌లో అవినీతిని గురించి సరిగ్గా సంవత్సరం క్రితం తాము చేసిన హెచ్చరికను రాష్ట్రప్రభుత్వం పాటించి తాము సూచించిన చర్యలను తీసుకుని ఉంటే ఆ రాష్ట్రంలో ఇప్పుడున్న క్లిష్ట పరిస్థితి ఉండేదికాదని బీహార్ గవర్నర్ శ్రీ ఆర్.డి. భండారి నిన్న ఇచ్చట అన్నారు.

అఖిలభారత బౌద్ధ మహా సంఘం బొంబాయి విభాగం వారు ఏర్పాటు చేసిన సభలో శ్రీ భండారీ ప్రసంగిస్తూ పోయిన సంవత్సరం ధమ్మ చక్రప్రవర్తన్ రోజున తాము బీహారులో పరిస్థితి గురించి హెచ్చరించామని, తాము ఆనాడు చేసిన బహిరంగ ప్రకటనపై పత్రికలలో సహా పలువురు తీవ్రంగా విమర్శించారని, గవర్నరుగా ఉంటూ తాము బహిరంగ ప్రకటనలు చేయరాదని ప్రతివారు విమర్శించారని పేర్కొన్నారు.

నేడు ధమ్మచక్రప్రవర్తన్ దిన సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీ భండారీ ప్రసంగిస్తూ బీహార్ పరిస్థితిని గురించి ప్రస్తావించారు.

జయప్రకాశ్ యత్నం : గఫూర్ వ్యాఖ్య

కలకత్తా, అక్టోబరు 26 : సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ విచిత్రమైన భావాలతో ఉన్నారని బీహార్ ముఖ్య మంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నిన్న విలేకరులతో అన్నారు. ఆయన ఇటీవల చేసిన ప్రకటనలు ఆయన మనోవేదనకు అద్దం పడుతున్నాయని ఆయన అన్నారు.

అన్నా డి.ఎం.కె.ఉద్యమం

న్యూఢిల్లీ, అక్టోబరు 26 : శ్రీ జయప్రకాశ్‌నారాయన్ ప్రారంభించిన పోటీ ప్రభుత్వం ఉద్యమానికి ప్రతిగా తమ పార్టీ ప్రజాస్వామ్యం రక్షణ ఉద్యమాన్ని నడుపుతుందని అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నిన్న ప్రధానితోను, కాంగ్రెసు అధ్యక్షునితోను చెప్పారు.

శ్రీ రామచంద్రన్ నిన్న విలేకరులతో మాట్లాడుతూ ప్రధానితోను, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బారువాతోనూ తాము జరిపిన సమావేశాలలో శ్రీ జయప్రకాశ్ ప్రయత్నాన్ని తమ పార్టీ ప్రతిఘటిస్తున్నట్టు చెప్పామని, సర్వోదయ నాయకుని ఉద్యమానికి ప్రతిగా తమ పార్టీ జరిపే ఉద్యమంలో కాంగ్రెసు పాల్గొనాలని కోరామని చెప్పారు.

శ్రీ వేదం రామశాస్త్రి

దుర్గాఅమ్మవారినిమజ్జనంపై తగాదా : పోలీసుకాల్పుల్లో ఇద్దరి మృతి; ఒకనికి గాయాలు

పాట్నా, అక్టోబరు 26 : సీతమర్హి సమీపంలోని పుప్రేపట్ట నిన్న మధ్యాహ్నం దుర్గవ్యాన్యానికి పాల్పడిన జన సమూహంపై పోలీసులు తుపాకి కాల్పులు జరుపగా ఇద్దరు వ్యక్తులు మరణించారనీ, మరొకరు గాయపడ్డారనీ, బీహార్ హోమ్‌శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ఎన్. దాస్ తెల్పారు.

జనసమూహం దుర్గవ్యాన్యానికి పాల్పడి, పోలీసులపైన, మేజిస్ట్రేట్‌పైన దాడి చేసిన మీదట ఆత్మరక్షణకోసం పోలీసులు తుపాకి కాల్పులు జరుపవలసి వచ్చిందని శ్రీ దాస్ నిన్న సాయంత్రం పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు. గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చడం జరిగిందనీ, ఇందులో మతసంపర్కణ ప్రసక్తి లేదనీ ఆయన వివరించారు.

ఇది ఇలా వుండగా సీతమర్హి నుంచి అందిన సమాచారాన్నిబట్టి, పుప్రేపోట్ మేజిస్ట్రేట్‌పైన, పోలీసులపైన దాడిజరిపిన జన సమూహంమీద పోలీసులు 21 బారులు తుపాకి కాల్పులు జరుపగా ముగ్గురు మరణించారని, 12 మందికిపైగా జనం గాయపడ్డారనీ తెలిసింది.

దుర్గాఅమ్మవారిని నీటిలో నిమజ్జనం చేయడానికి జనం అక్కడ గుమికూడారు. నిమజ్జనం సాయంత్రం జరగాలని జనం భావించగా, వెంటనే జరగాలని పోలీసులు, మేజిస్ట్రేట్ పట్టుబట్టడంతో గొడవ ప్రారంభమైంది. సీతమర్హిజిల్లా మేజిస్ట్రేట్ శ్రీ జి. పి. పట్వర్ధన్ హుటాహుటిన అక్కడకు బయలుదేరి వెళ్ళారు.

వార్తలు

శ్రోతల సూచనలు

ఆర్యా, మేము 1971 నుంచి రేడియో కార్యక్రమాలు వింటున్నాము.

ఆ నాటి కార్యక్రమాలు శ్రోతలు వినటానికి ఇంపుగా ఉండేవి.

ఇప్పటి పరిస్థితి వేరు.

"మీరు కోరిన పాటలు" సరయిన వేళలకి ప్రసారం కావటంలేదు.

అవి సాయంత్రం 8.15 లోపునే ప్రసారం కావాలి. సామాన్య శ్రోతల అభిప్రాయాలను అనుసరించి కార్యక్రమాలు మలచాలి.

ఎన్.కె. అశోక్‌కుమార్, వి. కమలాకర్, రేడియో శ్రోతలసంఘం, బాపూజీ విద్యామందిర్, జవహర్‌నగర్, సూర్యాపేట, నల్గొండ జిల్లా.

ప్రపంచ తెలుగు మహాసభవారికి

ఆర్యా, దేశంలో హిందీతర్వాత అధిక సంఖ్యాకులు మాట్లాడుతున్న తెలుగు భాషా వికాసానికి, తెలుగు ప్రజల మధ్య సహకారం పెంపొందడానికి వచ్చే ఏడాది ఏప్రిల్‌నెలలో హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో "ప్రపంచ తెలుగు మహాసభ" జరుగుతుందని తెలుసుకున్న నాలాంటి తెలుగు భాషాభిమానులకు ఎంతో ఉత్తేజాన్ని, సంతోషాన్ని కలుగజేస్తుంది.

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి, సాతికేళ్లు గడచినా తెలుగు భాషకు లభించవలసిన 'స్థానం, గౌరవం' లభించలేదని నిస్సందేహంగా చెప్పవచ్చును. దీనికి కొంత కారణం మన తెలుగువారికి భాషాభిమానము లేకపోవడం, తెలుగు భాషా ప్రచారానికి మన ప్రభుత్వంవారు చిన్న చూపు చూడడంకూడా కారణం కావచ్చు. ఇంతవరకు ఆకాశవాణి విదేశీ సర్వీసుల నుండి తెలుగు కార్యక్రమాలు ప్రసారం కాకపోవడం ఎంతో శోచనీయం.

మన పొరుగు రాష్ట్రం అయిన తమిళనాడు మనకంటే భాషా (ఇతర) విషయంలో ఎంతో ముందంజవేసింది. ఆకాశవాణి విదేశీ సర్వీసులలో "తమిళం" ప్రతి రోజు గంటకు పైగా ప్రసారమవుతుంది. ఇది ఎంతో గమనించ దగ్గ విషయం. ఎన్నో లక్షలమంది మన తెలుగు సోదరులు ముఖ్యంగా బర్మా, మలేషియా, ఫిజీ దీవులు, మారిషస్ మొదలగు దేశాలలో ఉన్నారు. ఆయా దేశ ప్రభుత్వాలు అక్కడి తెలుగువారి కోసం ప్రతి దినం రేడియోలో దాదాపు రెండు గంటలకు పైగా తెలుగు కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నాయి. పరాయి ప్రభుత్వాలు అక్కడి తెలుగువారి కోసం దాదాపు రెండు గంటలు తెలుగు కార్యక్రమాలను (రోజు) ప్రసారం చేస్తుంటే, మన ప్రభుత్వం ఆకాశవాణి ద్వారా కనీసం రోజూ "అరగంట" అయినా తెలుగు కార్యక్రమాలు ప్రసారం చేయకపోవడం ఎంతో సిగ్గుచేటు.

బి.బి.సి. రేడియో, పాకిస్తాన్, మాస్కోలనుండి తమిళ కార్యక్రమాలు ప్రతి దినం ప్రసారమవుతున్నాయి. దీనినిబట్టి చూస్తే జనసంఖ్య దాదాపు మూడున్నర కోట్ల జనాభాకల తమిళం ఎంత అభివృద్ధి చెందినదో తెలియుచున్నది.

అయిదు కోట్లకు పైగా జనాభాకల తెలుగువారు ఎంత భాషా విషయికముగా వెనుకబడి ఉన్నారో స్పష్టమగుచున్నది. "ప్రపంచ తెలుగు మహాసభ" వారు ఇకనైనా వచ్చే ఉగాది నుండి ఆకాశవాణి విదేశీ సర్వీసుల నుండి తెలుగు కార్యక్రమాలను ప్రసారం చేయడానికి గట్టి కృషి చేయగలరు.

"దేశ భాషలందు తెలుగు లెస్స" అన్న నానుడి సార్థకము కాగలదన్న శుభతరుణం ఎప్పుడు రానున్నదో?

సి. సర్కింగ్‌రావు, సి. వసుంధరాదేవి, 13—6—736, కార్వాన్, హైదరాబాదు—500 006.

ఇంక చెప్పేదేముంది ?

ఆర్యా, భారతదేశంలో శాస్త్ర పురోభివృద్ధికి అర్థికంగా రాజకీయంగా ఎన్నో ఆటంకాలు యెదురవుతున్నా వాటినన్నింటినీ అధిగమించి ఎల్లాగో ఇక్కడవరకూ వచ్చాము. ప్రపంచంలో అణుశక్తి సంపన్న దేశాలలో భారతదేశం కూడా ఒకటిగా పరిగణింపబడుతోంది. ఇంతటి విజయానికి కారణభూతమైన భాభా అణుశక్తి పరిశోధక కేంద్రంలోనే బాధ్యత గల ఒక శాస్త్రజ్ఞుడు ఎలుగెత్తిన దేశపందను స్వార్థానికి ఉపయోగించుకొంటే ఇంక చెప్పేదేముంది? అక్కడా, ఇంకా దేశంలోని ఇతర ముఖ్య పరిశోధక కేంద్రాలలో ప్రజల దృష్టికి ప్రభుత్వ దృష్టికి రాని 'అధికారభారితమైన' దొంగతనాలు ఇంకా ఎన్ని జరుగుతున్నాయో ఎవరికి తెలుసు? ఈ విషయమై ప్రభుత్వం ఎంతో జాగ్రత్త తీసుకుని ఈ స్వార్థపూరిత చర్యలను పూర్తిగా అరికట్టితే తప్ప దేశం అనుకున్నంతగా అభివృద్ధి చెందదు.

బి. శ్రీధర్, మంచిల్లవారిపీఠి, వెంకటరావుపేట, ఏలూరు.

రేఖలు

27-10-74ఆదివారంమొ॥ 2.11.74 శనివారం వరకు

★ మేషం : (అశ్వి, భర, కృ 1 పా)

మీ కార్యక్రమాల్లో చికాకులు యేర్పడతాయి. అధికవ్యయం జరుగుతుంది. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

★వృషభం: (కృ2,3,4ప, రోహి,మృగ1,2ప)

వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో శ్రమకలుగుతుంది. ప్రతికేతమైన వార్తలను వింటారు. వారం ఆఖరులో ప్రయాణాలు ఫలిస్తాయి. అలంకారవస్తువులు కొంటారు.

★మిథునం(మృగ3,4ప,ఆర్ద్ర,పునప1,2,3)

ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. పుణ్యకార్యాలు చేస్తారు. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో ఆరోగ్యం బాగుండదు. మీ తాలూకు వస్తువులు పోవచ్చును.

★ కర్కాటకం : (పున4ప, పుష్య, ఆశ్లే.)

మీ కార్యక్రమాలు బాగుంటాయి. అనుకూలమైన వార్తలను వింటారు. ధైర్యకార్యాలు చెరవేరతాయి. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

★ సింహం : (మఘ, పుబ్బ, ఉత్తర 1ప)

ఆందోళన కలుగుతుంది. మీ కార్యక్రమాల్లో వ్యతిరేకత యేర్పడగలదు. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది రావలసిన డబ్బు అందుతుంది. అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభించగలదు.

★ కన్య: (ఉత్తర2,3,4ప, హస్త,చి1,2ప)

ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. వారం మధ్యలో ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తివ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

★ తుల : (చి3,4ప, స్వాతి, విశా1,2,3ప)

మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పుణ్యకార్యాలు చేస్తారు. ఉద్యోగంలో గౌరవం జరుగుతుంది. ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో శుభం రావలసిన వ్యవహారాల్లో నష్టం రాగలదు.

★ వృశ్చికం : (విశా4ప, అనూ, జ్యేష్ఠ)

వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సూతన విషయాలను తెల్సుకొంటారు. సాటివారితో మాట పట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

★ ధనుస్సు : (మూల, పూ.షా, ఉ.షా1ప)

ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. సూతన వ్యవహారాలు లాభిస్తాయి. వినోద కాంక్షేపాల్లో పాల్గొంటారు.

★కుంభం:(ధని3,4ప,శత, పూ.భా1,2,3ప)

రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. అనుకూలమైన వార్తలను వింటారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు.

★ మీనం : (పూ.భా4ప, ఉ.భా, రేవతి)

అన్ని వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి.

—మహేష్

చిత్రసమీక్ష :

నిప్పులాంటి మనిషి

నిజాయితీపరుడయినవాడు అధికారంలో వున్నా లేక పోయినా నిప్పులాంటి నిజాన్ని బయటపెట్టడానికి వెనుకాడడు. రవిచిత్ర పతాకం క్రింద వై. వి. రావు ఈస్టమన్ కలర్‌లో నిర్మించిన "నిప్పులాంటి మనిషి" చిత్రంలో ప్రధానాంశం యిది.

కట్టి మందువల్ల చెల్లెల్ని, హంతకుల మూలంగా తల్లిదండ్రుల్ని కోల్పోయి, పెద్దవాడయిన తరువాత పోలీసు ఆఫీసరు అయిన విజయ్‌గా పద్మశ్రీ ఎన్. టి. రామారావు ఈ చిత్రంలో ఎంతో 'స్మార్ట్'గా కనిపించడమే కాకుండా ఉదాత్తమయిన నటనను ప్రదర్శించారు. విజయ్‌తో తలపడే ఆ తర్వాత విజయ్‌కు ప్రాణ స్నేహితుడుగా మారిన షేర్ ఖాన్‌గా సత్యనారాయణకన్పించిన సన్నివేశాలలో ప్రేక్షకుల ఈలలకు, చప్పట్లకు కొదవ వుండదు. రాజబాబు ద్విపాత్రాభినయం మంచి ఆకర్షణ. అత కథానాయికగా నటించింది. విజయశ్రీ, హాంగ్, ప్రభృతులు నృత్యాలు ఎస్. ఆర్. ఈశ్వరి పాడిన "నెల్‌కం స్వాగతం" బాలసుబ్రహ్మణ్యం పాడిన "స్నేహమే నా జీవితం" పాటలు ప్రేక్షకులను అలరిస్తాయి. కాంతారావు, దేవిక, విజయభాను, ప్రభాకర రెడ్డి రేంగి ప్రభృతులు కూడా యిందులో వున్నారు. ఎస్. డి. లాల్ తన దర్శకత్వంతోను, ఎస్. ఎస్. లాల్ తన ఫోటోగ్రఫీతోను చిత్రాన్ని నేగంగా నడిపించారు.

కావలసినన్ని స్టంట్లు, క్లబ్ నృత్యాలు, సెంటిమెంట్, మంచి నటన వున్న ఈ చిత్రం ప్రేక్షకులకు నచ్చుతుంది. ఇది పూర్తా విడుదల.

—వెంకట్రావ్

రేపటి చిత్రం

27-10-1974 ఆదివారం

శక సం. 1896 కార్తీక మాసం 5

★ మేషం:— రావలసిన డబ్బు అందగలదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

★ వృషభం:— వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. బంధుమిత్రులను కలుసుకుంటారు.

★ మిథునం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. శుభకార్యాల విషయంలో ఆసక్తులత అభివృద్ధి అవుతుంది.

★ కర్కాటకం:— సాహసములో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

★ సింహం:— మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. నిరాటంకంగా పాల్గొంటారు.

★ కన్య:— మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొ

సైకియాట్రి

మీ సెక్సు భయాలకు సెక్సు లోపాలకు, దాంపత్యంలో అసంతృప్తికి, ప్రేమ వివాహ సమస్యలకు, సెక్సువిజ్ఞానానికి అందిపూడిజయలక్ష్మి ప్రముఖులు,విజయవాడ—3నుండి ప్రదింపబడింది.

EDUCATIONAL

ఇంటియందే షార్టుహాండ్

ఇంటియందే టైప్ ఏ ర్స్ షార్టుహాండ్ 'Self Study in Shorthand' ద్వారా నేర్చుకోండి. ఇది యింటియందు షార్టుహాండ్ నేర్చుకొనదలచిన వారికి మిక్కిలి ఉపయోగకర మైనది. ఎం.ఒ. ద్వారా రూపాయలు పన్నెండు పంపి మీ రాసే తెప్పించుకోండి. Principal, National Institute, Dharwar.

వైద్యము

కేన్సర్, పక్షవాతం, చక్కెర వ్యాధి, ఉబ్బసం, బోదకాలుచే బాధపడువారికి గొప్ప కాలుకల్ప ఔషధ. నెలమందు రూ10.కొద్ది మోతాదుల్లో గుణం. డా.సి.పి.రావ్,కాకినాడ-4

EDUCATIONAL

M.A. External కర్నాటక యూనివర్శిటీ ఎం.ఎ. (ఎక్స్‌టర్నల్) పరీక్షకు చేరండి. చక్కని పరీక్ష. హిస్టరీ, ఎకనమిక్సు, పొలిటికల్ సైన్సు & సోషియాలజీకి నోట్సు దయ్యారుటు చేయబడును. ప్రాస్పెక్టస్‌కై రు. 4— ఎం.ఒ. ద్వారా పంపి ఫారము పొందండి. National Institute, Dharwar-1.

బాలా ద్వారకా తిరుమల

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం

కళ్యాణ మహోత్సవములు

శ్రీ ఆనందనామ సం. ఆశ్వయుజ శు. 10 శుక్రవారం (25.10.74) ప్రభృతి బ 2 శుక్రవారం (1.11.74) పర్యన్తం సుముహూర్త శ్రేష్ఠంబగుద్వారకా తిరుమలలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారికి పాంచాహ్నికముగా ఆశ్వియుజ కళ్యాణ మహోత్సవములు జరుపబడును గావ ఉత్సవమూర్తులు భక్తులు గోవులు విచ్చేయ ప్రార్థన. 26.10.74ధ్వజారోహణము, 29.10.74 కళ్యాణ మహోత్సవం, 1.11.74 "వేట పండిట" బహ.సా. 2గం. నుండి ఘన, స్వస్తి. సా. 5 గం॥ సంజిత సత్కారము.

గమనిక:— గుర్తింపబడిన రిజిస్టర్డు సంస్థలచే పట్టాలు పొందిన వారికి (1) విద్యారణ్య ఘనపాటికి రు.30/- (2) విద్యల్‌సోపయోగాఘనపాటికిరు.15/- (3)క్రమపాటికి రు. 12/- (4) శ్రౌతి, శాస్త్రజ్ఞులకు రు.6/- చొప్పున సత్కరింపబడును.

ద్వారకాతిరుమల, ప.గో.జిల్లా. 22.10.74 } డి. ఎస్. శాస్త్రి, అసిస్టెంట్ కమిషనరు & ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

సత్తెనపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయము

టెండరు నోటీసు

ఆర్. ఒ. సి. నెం. 472/ 74 ఎ 3 తేది 19—10—74

గుంటూరుజిల్లా సత్తెనపల్లి గ్రామ పంచాయితీకి ఈ దిగువ సుదిపరించిన సామానులు సప్లయి చేయుటకు మరియు పనులు చేయుటకుగాను సదరు గ్రామ పంచాయితి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని వారిచే అనుమతి పొందిన వారిచేగాని సీలుచేయబడిన టెండర్లు 4—11—74 తేది సాయంత్రం 2 గంటలకు స్వీకరించబడును. అదే రోజు గం. 2—30 లకు సదరు సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు మరియు టెండరు షెడ్యూళ్ళు ఆఫీసు పనివేళలు కాలమందు తెలుసుకొనవచ్చును. నిర్ణయించబడిన ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం.	వివరములు	ఎస్టిమేటు	ధరావత్తు
		రూ.	రూ.
1.	ఈ పంచాయితీ పబ్లిక్ హెల్తు స్టాఫ్ మొదలగు వారికి డ్రెస్సు సప్లయి చేయుట.	—	200/—
2.	ఈ పంచాయితీ పబ్లిక్ హెల్తు స్టాఫ్‌కు చెప్పులు సప్లయి చేయుట గురించి.	—	25/—
3.	సల్లగుట్లవారివీధికి గ్రావెలు చేయుట	850/—	45/—
4.	అప్పంపేట రోడ్డు నుంచి హిందువుల శ్మశానం వరకు రోడ్డు వేయుట.	2600/—	130/—
5.	పంచాయితీ ఏరియాలో సైడు కాలువలు త్రవ్వించుట.	2900/—	145/—
6.	పంచాయితీకివచ్చిన ఆర్.సి.సి.పైపులు సప్లయిచేయుట	—	300/—

(సం) బి. సుబ్బారావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

టెండరు నోటీసు నెం. 2/74—75

ఈ క్రింద వివరించిన సామగ్రి సప్లయి చేయుటకుగాను ప్రభ్యాలిగల పరకుల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) (ఎ) బ్రెడ్ రబ్బర్ — 64 × 16 పరిమాణం — 1,500 కేజీలు
(బి) బ్రెడ్ రబ్బరు — 64 × 24 పరిమాణం — 1,500 కేజీలు
(2) Plummer Blocks S 520 fitted with SKF make double row self aligning ball bearings 1220 K with adopter sleeves H 220 and lock nuts to suit to 3½' dia shaft — 28 నెంబర్లు
(3) (ఎ) బ్రాస్ రాడ్స్ ¾" వ్యాసం — 200 కేజీలు
(బి) బ్రాస్ రాడ్స్ 1" వ్యాసం — 200 కేజీలు
(సి) బ్రాస్ రాడ్స్ 1¼" వ్యాసం — 200 కేజీలు
(డి) బ్రాస్ రాడ్స్ 2" వ్యాసం — 200 కేజీలు
(కమర్షియల్ రకము)
(4) బ్రాస్ షీట్ 4'—0" × 2'—0" × 1/16" మందము (కమర్షియల్ రకము) — 1,000 కేజీలు

పైన తెలుపబడిన సామగ్రి అయిటములు ఒక్కొక్కటి వేరు వేరు ఆర్డరుగా భావించబడతాయి.

ఒక్కొక్క అయిటమునకు చెందిన టెండరు డాకుమెంట్లు— వానికి సంబంధించిన స్పెసిఫికేషను వివరములు మరియు యితర షరతులు మరియు నిబంధనలతో సహా చీఫ్, వ్యయముగా జనరల్ సూపరింటెండెంటు, పి. డబ్ల్యు. వర్క్సుషాపు డివిజన్, సీతానగరం, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నుండి ఒక్కొక్క సెట్టునకు నిడి విడిగా రూ॥ము॥గా రు. 7—21 వంతున చెల్లించి తేది 11—11—74 నుండి 20—11—74 వరకు పని దినములలో యేనాడైనను ఉదయము 10—30 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు పొందవచ్చును.

టెండరు డాకుమెంట్లు పోస్టు ద్వారా కూడా పొందవచ్చును. ఇందుకై టెండరు డాకుమెంట్ల ఖరీదు మరియు పోస్టేజి ఖర్చులు భరించుటకుగాను అదనముగా సెట్టు 1 కి రు. 2—50 వంతున (మొత్తము సెట్టు ఒకటికి రు. 9—71 వంతున) అవసరము బట్టి కుండుటకై తగినంత ముందుగా మనియార్డరు పంపి పొందవచ్చును. పోస్టులో రవాణాలో ఉత్పన్నమగు అవస్థములకు యీ ఆఫీసు బాధ్యత వహించదు.

పైన తెలుపబడిన వివిధ అయిటములకు టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేదీలు యీ క్రింద వివరింపబడిన ప్రకారము వుండగలవు, టెండర్లు అదే దినమున సా. 4 గంటలకు ఆ సమయమున హాజరై యుండగోరు టెండరర్లు ఎదుట తెరువబడును.

1 వ అయిటము : 2—12—74., 3 వ అయిటము 4—12—74
2 వ అయిటము : 3—12—74., 4 వ అయిటము 5—12—74

జి. వి. నరసింహం.
జనరల్ సూపరింటెండెంటు,
పి. డబ్ల్యు. వర్క్సుషాపు డివిజన్, సీతానగరం,
గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

వచ్చే మార్చినాటికి విశాఖ ఔటర్ హార్బర్ నిర్మాణం పూర్తి

విశాఖపట్టణం, అక్టోబరు 26: విశాఖపట్టణం ఆవుటర్ హార్బర్ నిర్మాణం వచ్చే సంవత్సరం మార్చి నాటికి పూర్తి కాగలదని సోర్టు ట్రస్టు అధ్యక్షుడు శ్రీ బి.వి. రావు తెలియ జేశారు.

మూడు జట్టీలను వ్రేయర్స్ పనామార్చి అనిసంకల్పించడం జరిగిందనీ, ఈ ప్రణాళిక త్వరలోనే కేంద్రం ఆమోదం లభించగలదని ఆశిస్తున్నామనీ కూడా ఆయన నిన్నటికంటే 1973 — 74 సంవత్సరం రేవు పరిపాలనా నివేదికను విడుదల చేస్తూ చెప్పారు.

1973—74 లో ఆవుటర్‌హార్బర్ నిర్మాణం కై రు.20.4 కోట్లు, లంతర్జాతీయ హార్బర్ కై రు. 1.5 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని శ్రీ రావు తెలియజేశారు. ఈ 6 కోట్లఖర్చులో ఆవుటర్ హార్బర్‌లో 45 లక్షల ఘనపుటడుగులు పూడిక, రేవులో ప్రవేశించడానికగు కాలువలో పది లక్షల ఘనపుటడుగుల పూడిక తీయించడం జరిగిందని నివేదికలో పేర్కొన్నారు.

1973—74 సంవత్సరంలో ఈ రేవులో 79.62 లక్షల టన్నుల సరుకులను నౌకలకు ఎత్తడం, దింపడం జరిగిందనీ, అంతకు ముందున్న సంవత్సరంలో 74.64 లక్షల సరుకులను మాత్రమే నౌకలకు ఎత్తడం, దింపడం జరిగిందనీ శ్రీ రావు పత్రికా విలేఖరులకు చెప్పారు.

భీమడోలు చక్కెర ఫ్యాక్టరీలో ఎలివేటర్ ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక-ప్రతినిధి)

భీమడోలు, అక్టోబరు 26 : పశ్చిమ గోదావరి సహకార చక్కెర ఫ్యాక్టరీలోఉత్పత్తి ప్రారంభించడానికి ప్రథమ చర్యగా ఎలివేటరుకు రాష్ట్ర సహకార సంఘాల అదనపు రిజిస్ట్రారు, చక్కెర ఉత్పత్తి విభాగం డైరెక్టరు అయిన శ్రీ ఘుంలాన్‌జిలానీ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఉత్పత్తి ప్రారంభసూచకంగా మొదటి బాయిలర్ వెలిగించారు. శ్రీ జిలానీ మాట్లాడుతూ చక్కెర ఫ్యాక్టరీలో ఉత్పత్తి డిసెంబర్ 15వ తేదీ నాటికి ప్రారంభం కాగలదని మనరాష్ట్రంలో పదేళ్ళతర్వాత సహకార రంగంలో నెలకొన్న చక్కెర ఫ్యాక్టరీ ఇదేనని, గోదావరి కాల్వనుంచి, మరి రెండు గొట్టపు బావులనుంచి ఈ ఫ్యాక్టరీకి నీరు సరఫరా కాగలదని చెప్పారు.

ఈ ఫ్యాక్టరీ క్రింద ఏడువేల ఎకరాలు కలదని, ప్రస్తుతం 2500 ఎకరాలలో చెరుకుసంపిస్తున్నారని, చెరుకుతోటల అభివృద్ధికోసం రైతులకు ఋణాలు ఇవ్వదలచామని ఆయన పేర్కొన్నారు. సహకార రంగంలో మరి రెండేళ్ళలో కొన్ని చక్కెర ఫ్యాక్టరీలు ప్రారంభం కాగలవని కూడా ఆయన తెలిపారు.

ఈ ఫ్యాక్టరీ పాలకవర్గం అధ్యక్షుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ ఫ్యాక్టరీకి ఇంతవరకు రు. 303 లక్షలు పెట్టుబడిపెట్టామని 2300 మంది వాటాదారులు కలరని, ఒక్కొక్క వాటా రు.500 అని చెప్పారు.

రైతుల వాటాధనం రు. 69 లక్షలని, రాష్ట్రప్రభుత్వ వాటా రు. 45 లక్షలని భారత పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ రు. 120 లక్షలు, జీవితబీమా సంస్థ రు. 50 లక్షలు మేరకు ఋణ సహాయం చేసినవని మొదటి అంచనాల కంటే ఇప్పుడు నిర్మాణ వ్యయం పెరిగినందున రాష్ట్రప్రభుత్వం మరో రు. 20 లక్షలు అదనపు సహాయం చేస్తున్నదని ఈ డబ్బు ఇంకా అందనందున ప్రభుత్వ హామీతో యూనియన్ బ్యాంకు నుంచి తాత్కాలికంగా రు. 20 లక్షలు (బ్రిడ్జిలోన్) ఋణం తీసుకున్నామని తెలియ జేశారు.

ఈ ఫ్యాక్టరీ రోజుకు 1250 టన్నుల చెరకును ఆడగలదని సోలీనా రు. 433.80 లక్షల మేరకు వ్యాపారం జరుగుతుందని ఖర్చులు, పన్నులు పోగా సుమారు రు. 14 లక్షల మేరకు లాభం వుండవచ్చునని శ్రీ సూర్యనారాయణ వివరించారు. చెరకు పండించే రైతులకు ఎరువులు సక్రమంగా లభించేటట్లు కృషి చేస్తున్నామన్నారు.

ఫ్యాక్టరీ డైరెక్టర్ల బోర్డులో ఎన్నికైన సభ్యులు 12 మంది, నామినేటెడ్ సభ్యులు అయిదుగురు కలరని, కార్మికులు, ఉద్యోగులు మొత్తం 530 మంది కలరని ఆయన పేర్కొన్నారు. ఈ ఫ్యాక్టరీని 130 ఎకరాల స్థలంలో నిర్మించారు.

దక్షిణాఫ్రికా బహిష్కరణకు 3 ఆఫ్రికా రాజ్యాల తీర్మానం

న్యూయార్క్, అక్టోబరు 26 : జాతి వివక్షణ ప్రాతిపదికగాగల విధానాలను అమలు రిస్తున్నందుకు దక్షిణాఫ్రికాను జాతి సమితి నుంచి వెంటనే బహిష్కరించాలని సర్వప్రతినిధి సభకు సిఫారుచేస్తూ మూడు ఆఫ్రికారాజ్యాలు విన్న భద్రతా మండలి పరిశీలనకు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

దక్షిణాఫ్రికా బహిష్కరణ సమస్యపై భద్రతా మండలిలో నారం రోజులపాటు చర్చలు జరిగిన దరిమిలా కీన్యా, మారిటానియా, కామెరూన్ సమైక్య రిపబ్లిక్‌వల్ల ఈ తీర్మానాన్ని ఇతర ఆఫ్రికా రాజ్యాలు, ఆసియా రాజ్యాలు కూడా గట్టిగా బలపరచాయి. సమితి సర్వప్రతినిధి సభ ఆదేశంపై భద్రతా మండలిలో దక్షిణాఫ్రికాపై ఈ చర్చలు జరుగుతున్నాయి. సర్వప్రతినిధిసభ ఈ నెలారంభంలో బ్రిటోరియా ప్రతినిధివర్గం అదివారం నియామక పత్రాలను తిరస్కరించి సమితి నియమావళిని, నియమపుక్కుల ప్రకటనను దక్షిణాఫ్రికా నిరంతరం ఉల్లంఘిస్తూండటం దృష్ట్యా, సమితితో దాని సంబంధాలను సమీక్షించవలసిందిగా భద్రతా మండలిని కోరింది. భద్రతామండలి సిఫారుచేసినట్లే సమితి సభ్యత్వంకలదేశాన్ని దేనిని బహిష్కరించే అధికారం సర్వప్రతినిధి సభకు లేదు.

పై మూడు ఆఫ్రికా రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానానికి భద్రతా మండలి ఆమోదించడానికి కనీసం రావలసిన తొమ్మిదివోట్లు రాగలవని ఆశిస్తున్నారుగాని, మూడుపాశ్చాత్య రాజ్యాలలో ఏదోఒకటి దానిని వీటో చేయడం భాయంకాబట్టి ఆ తీర్మానం భవితవ్యం ఇది వరకే తెలిసోయిందని భావించవచ్చు.

బ్రిటిష్ రాణి సమీప బంధువుపై హత్యానేరం

లండన్, అక్టోబరు 26 : ఎలిజబెత్‌రాణి పెద్దనాన్న కూతురు శ్రీమతి ఎలిజబెత్‌పై హత్యానేరంచేసినట్లు ఒక బ్రిటిష్ కోర్టు నిన్న తీర్పునిచ్చింది. పదిమాసాల వయస్సు గల తన గుర్రపు, దానిపై బిడ్డ అశ్వారోహణ ప్రతికపని పైద్యులు చెప్పిన మీదట ఆమె యీ అఘాయిత్యానికి పాల్పడినట్లు ఆరోపించబడింది.

శ్రీమతి పైజ్ (వయస్సు 37)కు కోర్టు 12 నూసాంతాలు ప్రాబేషన్‌తో పుంచింది.

తనకుమార్తె ఎమ్మాన్యుయేల్లా టిఏబెల్‌పై ఆమె తాను హత్యచేయలేదని శ్రీమతి పైజ్ వాదించారు. జూన్ 3వ తేదీ, 8 వ తేదీ మధ్య కాలంలో ఆమె యీ హత్య చేసినట్లు ఆరోపించబడింది. పోలీసులు జూన్ 8 న ఆమెను అరెస్టు చేశారు.

—:o:—

వాషింగ్టన్, అక్టోబరు 26 : అమెరికా విమానదళం మొదటిసారిగా ఒక సిమాంలో నుంచి ఇంటింటికి వెళ్ళని విజయవంతంగా ప్రయోగించినట్లు, రక్షణశాఖ విన్న ప్రకటించింది.

భూకంపాలపై పరిశోధన: టెహరాన్‌లో నిపుణుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 26 : ఆసియా ప్రాంతంలో భూప్రకంపనాలను గురించిన విషయాలపై చర్చించడానికి ప్రపంచ నిర్మాణ సంస్థ సభ్యదేశాలైన ఆఫ్ఘనిస్తాన్, బర్మా, చైనా, భారత్, ఇరాన్, నేపాల్, పాకిస్తాన్, టర్కీ, రష్యాల నిపుణులు అక్టోబర్ 27 నుంచి 31 వ తేదీవరకు టెహరాన్‌లో సమావేశమవుతున్నారు.

సీరు రూపొందించే నివేదికపై పరిశోధనా సభకాలకు సమితి అభివృద్ధి కార్యక్రమం కింద ఆర్థిక సహాయం లభిస్తుంది.

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు వసతులు : బసిరెడ్డి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 26 : వెనుకబడిన ప్రాంతాలలో, ముఖ్యంగా కేంద్రం యిచ్చే సబ్సిడీ లభించే ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు తగిన వసతులు కలుగజేయవలసిందిగా రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నిన్న సాయంత్రం కార్పొరేట్‌లో స్వయం ఉపాధి కల్పన పారిశ్రామిక వాటిక ప్రారంభోత్సవ సభలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వసతుల కల్పన సంస్థకు సూచించారు.

ఆర్థిక వ్యత్యాసాల తొలగింపునకు, రాజకీయ సుస్థిరతకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అవశ్యకమని ఆయన వక్కాణించారు.

పారిశ్రామికాభివృద్ధికి ఇప్పుడు వాతావరణం చాలా అనువుగా ఉన్నదనీ, పారిశ్రామికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పరిశ్రమల మంత్రి విజ్ఞప్తి చేశారు. పారిశ్రామిక వసతుల కల్పన సంస్థకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన నిధులనుండి ఈ ఏడాది కోటి రూపాయలు సమకూరుస్తున్నట్లు శ్రీ బసిరెడ్డి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ, తొలుత ప్రజలకు దసరా శుభాకాంక్షలు అందజేశారు. స్వయం ఉపాధి కల్పన పారిశ్రామిక వాటిక ప్రథమంగా స్థాపించుకునే అదృష్టం ఆంధ్రప్రదేశ్‌కు దక్కిందని ఆయన అన్నారు.

స్వయం ఉపాధి కల్పన పథకాలు, పారిశ్రామిక అభివృద్ధికి దోహదం చేయడమే గాక, విద్యావంతులలో నిరుద్యోగ నివారణకు తోడ్పడతాయని ముఖ్యమంత్రి చెప్పారు.

పరిశ్రమల వసతుల కల్పన సంస్థకు ఇప్పటికే కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నందున ప్రభుత్వం నుండి ఆ సంస్థ ఎక్కువ నిధులు కోరరాదని ముఖ్యమంత్రి సూచించారు. వనరులు పెంచుకోడానికి అద్దె బకాయిలు వసూలు చేసుకోవాలని ఆయన చెప్పారు.

పరిశ్రమలు నెలకొల్పేవారికి లైసెన్సులు మంజూరు చేసే పద్ధతిని సూక్ష్మీకరించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని, ఇందుకు జిల్లా స్థాయిలో దరఖాస్తుల పరిశీలనకు సంఘాలను ఏర్పాటుచేసినట్లు శ్రీ వెంగళరావు వివరించారు.

ఇందువల్ల నారం రోజులలో లైసెన్సులు మంజూరు కాగలవని ఆయన అన్నారు. చిన్న పరిశ్రమలకు విద్యుత్ సరఫరాకు విద్యుచ్ఛక్తి బోర్డు ఎక్కువ అంకెలు విధించబోదని ముఖ్యమంత్రి ఆశాభావం వెలిబుచ్చారు. పారిశ్రామికుల అవసరాలు సత్వరంగా పరిష్కరించడానికి పారిశ్రామిక వసతుల కల్పన సంస్థ ఏర్పాటు చేయబడిందని ఆయన పేర్కొన్నారు.

పరిశ్రమల స్థాపనలో ప్రభుత్వ ఆర్థికసహాయ విధిత శాఖలు, పారిశ్రామిక సహాయ సంస్థలు అవగాహన చేసుకుంటే సత్వర పారిశ్రామికాభివృద్ధి సాధించగలమని ముఖ్యమంత్రి చెప్పారు. ఆరు సూత్రాల పథకం కింద కేంద్రం ఈ ఏడాది మంజూరు చేసిన రు. 18 కోట్లలో రు. 4.5 కోట్లు పరిశ్రమలకు కేటాయించినట్లు, ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్ర పారిశ్రామిక వసతుల కల్పన సంస్థ అధ్యక్షులు శ్రీ ఎ. కృష్ణస్వామి స్వాగతం చెప్పారు. ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి. రామారావు నివేదికను సమర్పించారు.

హిందూమహాసముద్రంలో అమెరికా ప్రాబల్యం: రష్యా ఆరోపణ

లండన్, అక్టోబరు 26 : హిందూమహాసముద్ర ప్రాంతంలో రష్యా తన ప్రాబల్యాన్ని విస్తృతం చేసుకుంటున్నదని పాశ్చాత్య దేశాలు చేస్తున్న ఆరోపణ నిరాధారమైనదని రష్యా ఖండించింది.

ఆ ప్రాంతంలో అమెరికావల్లనే నిజమైన ప్రమాదం ఏర్పడిందని 'సోవియెట్ వీక్లీ' అనే ఆంగ్లవారపత్రిక ఆరోపించింది.

హిందూ మహాసముద్రంలో సాటో సభ్య దేశాలకు చెందిన అనేక దీవులలో సైనిక స్థావరాలు కలవని ఇవన్నీ అమెరికా చెప్పు చేతలలోనే కలవని తెలుపుతూ తుపాకి చూపి బెదరించేరోజులు గతించిపోయినవని ఈ పత్రిక హెచ్చరించింది.

సోమాలియా, ఇరాక్, ఎమెన్ రిపబ్లిక్‌లలో రష్యాకు సైనిక స్థావరాలు కలవన్న ఆసత్య ప్రచారాన్ని వాషింగ్టన్ చేస్తున్నదని, ఆస్ట్రేలియా పత్రిక కొస్తూనుంచి దక్షిణాఫ్రికాలోని సైమన్స్ టవున్‌వరకు గల అనేక దీవులలో అమెరికాకు సైనిక స్థావరాలు కలవని, వీటన్నింటిని సమస్యను పరిష్కరించడం కోసం డిగోగార్సియా దీవిలో అణ్వస్త్ర స్థావరాన్ని నెలకొల్పుతున్నదని సోవియెట్ వీక్లీ' తెలిపింది.

మైసూరు, అక్టోబరు 26 : మైసూరు విశ్వవిద్యాలయానికి చెందిన కన్నడ అధ్యయన సంస్థ ప్రచురిస్తున్న కన్నడ సాహిత్య చరిత్ర పది సంపుటాలలో మొదటి సంపుటిని రాష్ట్ర కవి డాక్టర్ కె. వి. పుట్టప్ప నిన్న ఆవిష్కరించారు.

సమితి నుంచి దక్షిణాఫ్రికా బహిష్కరణ: భారత్ మద్దతు

న్యూయార్క్, అక్టోబరు 26 : దక్షిణాఫ్రికాను సమితి నుంచి బహిష్కరించాలని ఆఫ్రికన్ రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని భారత్ బలపరచింది.

భారత ప్రతినిధి రిపబ్లిక్ పాల్ మాట్లాడుతూ, ఈ తీర్మానం ఆమోదించబడినా పిదైనా ఒక పాశ్చాత్యదేశం వీటో చేయవచ్చునని, కాని దక్షిణాఫ్రికాలో జాతి వివక్షణను దృష్టిలో పెట్టుకుంటే వీటో చేయడం పూర్తిగా అసంగతమని భారత్ భావిస్తున్నదని అన్నారు.

దక్షిణాఫ్రికాను కామన్వెల్తు నుంచి బహిష్కరించగా, సభ్యరాజ్యసమితి నుంచి మాత్రం ఎందుకు బహిష్కరించరాదని ఆయన ప్రశ్నించారు.

ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు ప్రతినిధి శ్రీ డ్యూమా నాట్సే మాట్లాడుతూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం నేరస్థురాలని, బహిష్కరణ తీర్మానాన్ని ఎవరైనా వీటో చేయడమంటే మానవజాతి హక్కులను వీటో చేయడమే కాగలదని పేర్కొన్నారు.

నిన్న ఇక్కడ భద్రతామండలి సమావేశములో భారత ప్రతినిధి శ్రీ రిపబ్లిక్ పాల్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం జాతి వివక్షణ విధానాన్ని కొనసాగిస్తూ సమితి ప్రణాళికా సూత్రాలను ఉల్లంఘిస్తున్నదని, అందుచేత దక్షిణాఫ్రికాను సమితినుంచి బహిష్కరించడం సముచితమేనని అన్నారు.

దక్షిణాఫ్రికాను సమితి నుంచి బహిష్కరించాలని కోరుతూ కెన్యా, మారిటానియా, కామెరూన్ దేశాలు సంయుక్తంగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి. ఈ తీర్మానంపై చర్చ జరుగుతున్నది.

దక్షిణాఫ్రికాతో గల సంబంధాలనుగురించి పాశ్చాత్య దేశాలు పునఃపరిశీలించాలని అంతేగాక సమితితో దానికి గల సంబంధాలపై కూడా చర్చించాలని, జక్యరాజ్యసమితి సమగ్రతను, గౌరవాన్ని కాపాడేందుకే ప్రస్తుత తీర్మానం తీసుకురాబడిందని భారత ప్రతినిధి పేర్కొన్నారు.

దక్షిణాఫ్రికా జనాభాలో 18 శాతం మంది గల శ్వేతజాతీయులకు 86 శాతం భూభాగం, 82 శాతం మంది గల రంగు జాతుల వారికి 13 శాతం భూభాగం మాత్రమే కేటాయించబడిందని, అంతేగాక, అధిక సంఖ్యాక ప్రజల పై నిరక్షణాయుతమైన చట్టాలు అమలుపరుస్తూ ప్రాథమిక హక్కులు దారుణంగా నిరాకరించబడుతున్నవని ఆయన వివరించారు.

జాతి వివక్షణ విధానాన్ని విడనాడవలసిందిగా సమితి ఎన్నో సంవత్సరాలుగా ఒత్తిడి చేస్తున్నా దక్షిణాఫ్రికా శ్వేత జాతి ప్రభుత్వం పెడచెవిని పెట్టిందని, సమితి చేసిన తీర్మానాలను నిరాకరించినదని శ్రీ రిపబ్లిక్ పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితిలో సమితిలో దక్షిణాఫ్రికా వుండటం ఈ అంతర్జాతీయ సంస్థ గౌరవానికే భంగకరమని దక్షిణాఫ్రికాను ప్రపంచ ఆహార సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థలనుంచి ఇదివరకే బహిష్కరించడం జరిగిందని కాని కొన్ని న్యాయసంబంధ సైన వాదనలలో సర్వప్రతినిధి సభలో సభ్యత్వాన్ని కొనసాగించడంలో అర్థంలేదని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికా స్థానంలో దాన్ని నవాటు చేసే ప్రత్యర్థి ప్రతినిధి వర్గం లేనంతవరకు ప్రిటోరియా సభ్యత్వాన్ని తొలగించడం సాధ్యం కాదన్న సాంకేతికమైన వాదనలో వసలేదని రిపబ్లిక్ పేర్కొన్నారు.

దక్షిణాఫ్రికాను బహిష్కరించాలన్న తీర్మానం పై వచ్చే వారంలో కూడా చర్చ కొనసాగుతుంది. వారాంతంలో తీర్మానం పై ఓటింగు జరుగవచ్చునని తెలుస్తున్నది.

తెలంగాణాలో మత్స్య సహకార సంఘాలకు ఋణాలకై విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 26 : తెలంగాణా ప్రాంతంలోని ప్రాథమిక మత్స్య సహకార సంఘాలకు ఇంతవరకు ప్రభుత్వం ఋణాలు యివ్వలేదనీ, ఒక్కొక్క జిల్లాకు పది లక్షల రూపాయల దీర్ఘకాలిక ఋణాలు మంజూరు చెయ్యాలని మత్స్య పారిశ్రామికుల ప్రతినిధివర్గం మత్స్య శాఖ మంత్రి శ్రీ డి. మునిస్వామికి విజ్ఞప్తి చేసింది.

పంచాయితీ సర్పంచ్‌లు తమ అధినంలో గల చెరువులను, కుంటలను మత్స్య సహకార సంఘాలకు కవులుకు యివ్వడానికి అనేక యిబ్బందులు ఉన్న దృష్ట్యా, 1964 గ్రామ పంచాయితీ చట్టాన్ని సవరించి, చెరువులను కుంటలను, మత్స్య శాఖ ఆధినంలోకి తీసుకోవాలని ఈ ప్రతినిధివర్గం ఒక వినతిపత్రం ద్వారా మంత్రిని కోరింది.

శాసనసభ్యుడు శ్రీ పి. లక్ష్మణరావు నాయకత్వాన మంత్రిని కలుసుకున్న ఈ ప్రతినిధి వర్గంలో ప్రదేశ్ గంగపుత్ర సంఘం ప్రతినిధులు శ్రీయుతులు ఎ.ఎల్. మల్లయ్య, కె. లక్ష్మణరావు, ఎం. సత్యనారాయణ, జి. కుమారస్వామి, పి. బసవయ్య ఉన్నారు.

ప్రతినిధివర్గం తెలిపినవిషయాలను తాము సానుభూతితో పరిశీలించగలమని మంత్రి శ్రీ మునుస్వామి వారికిచెప్పినట్లు తెలుస్తున్నది.

పుస్తకములు

1. గ్రామ మునసబు పరీక్షా దర్శణము 1, 2 భాగములు వెల: రు. 6—50.
2. గ్రామ కరణముల పరీక్షా దర్శణము 1, 2 భాగములు, వెల: రు. 8—00
3. గ్రామ కరణముల జంత్రీ: వెల రు.5

పై పుస్తకములకు పోస్టేజి అదనం. బాలసరస్వతి బుక్ డిపో, మద్రాసు—1.

వివాహ సంబంధములు

మీ వివాహ సమస్యల్నిటినీ మేమే పరిష్కరిస్తాం. 25పైసా స్టాంపుతో వివరములడిగి వ్రాయండి. భారతీయ వివాహకేంద్రం, 11.23.244,పూలబావిసందు,విజయవాడ1

మిషనరి

"మోడి" వారి వద్దకు రండి. శ్రేష్ఠమైన మరియు సరసమైన లేతులు, (ట్రిల్లింగులు, షేవర్లు, హాక్‌సాలు, గ్రైండర్లు, పాలిషర్లు, మోటార్లు, చక్కు, షిరింగులు, ఆర్క్ వ్యాస్ వెల్డింగు సెట్లు, స్పాట్ వెల్డర్లు, కంప్రెసర్లు, స్ప్రే ప్రెస్సులు, పాలిష్లులు పొందండి. దక్షిణ ఇండియా యందంతటా వేల సంఖ్యలో మిషనులు పనిచేస్తున్నాయి. మాషీరూమునకు విచ్చేయండి. తృప్తి పొందండి. పైర్ పర్చేస్ విధానముకూడా వెంటనే ఏర్పాటుచేయబడును. 28/E 6, పోస్టు ఆఫీసు వీధి, మద్రాసు—1

విశాఖపట్నం పోర్టు ట్రస్టు

ఔటర్ హార్బర్ ప్రాజెక్టు

టెండరు నోటీసు

No. CE(P)/28/74

వార్ హాండ్లింగ్ యార్డు వద్ద రూట్ కంట్రోల్ కాబిన్ నిర్మించే పనికి (అంచనా విలువ రు. 37650/-

రుచికి! సువాసనకు!!
తిరుమల
పరిమళ
వక్క పొడినే
వాడండి
తయారు చేయు వారు:
తిరుమల నటేశాదర్ మాన్యుఫ్యాక్చరింగ్ కో
మచిలీపట్నం-1

సెక్సు హాస్పటల్
మరబ్బాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ తగినదారి వెంటనే సంప్రతించండి!
డా. A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.W.F.W.(CEYLON) R.A.M.P
నవభారతపేట, విజయవాడ-2 (A.P)

తలనొప్పా?
2 ఆస్ప్రో వేసుకోండి
నొప్పి అతిత్వరగా తగ్గించును
ASPRO
A.G.84.7L

తప్పక వినండి!
'విప్లవాంటి మనిషి' విజయవంతమైన శుభసందర్భములో నటరత్న, విద్వన్మణి N.T. రామారావు సమర్పించు ప్రత్యేక రేడియో కార్యక్రమం. 'సంధ్యారాగం' ఈ రోజు మధ్యాహ్నం 'సిలోన్ రేడియో' లో గం. 3-15 లకు వినండి!

దేవి ఫైనాన్స్ కార్పొరేషన్, నెల్లూరు
డెపాజిట్ స్కీమ్—కం—పెన్షన్ స్కీము
ప్రయోజనం రు. 311/-
8వ ప్రా...తే. 24-10-74
1142 161 1007 1121 56

కథావళి చదివండి
సరికొత్త పెట్టెలలో
కొనండి!
త్రివేణి!
శ్రీ టెక్స్‌టైల్స్ సెంటర్
PHONE 74401
బ్రాడ్‌పేట్ గవర్నర్‌పేట విజయవాడ-2

ఆయుధ పరిమితిపై అమెరికా భావాలు: బ్రెజ్నేవ్‌కు వివరణ

మాస్కో, అక్టోబరు 26: జెనీవాలో జరుగుతున్న కీలక ఆయుధాల పరిమితి చర్చలలో ప్రగతి సాధించే విషయంలో అమెరికా కొత్త భావాలు అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ కిసింజర్ నిన్న సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ బ్రెజ్నేవ్‌కు తెలియజేశారు.

మొన్నశ్రీ కిసింజర్, శ్రీ బ్రెజ్నేవ్ ఏడు గంటల పాటు చర్చలు జరిపారు. సమావేశం అనంతరం "ఈ చర్చలు చక్కగా ప్రారంభమయ్యాయి" అని అమెరికా విదేశాంగమంత్రి వ్యాఖ్యానించారు.

—:o:—

ఆఫ్రికా దేశాలకు భారత్ సహాయం: జెత్లీ హామీ

లుసాకా, అక్టోబరు 25: మొజాంబిక్ స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనేందుకై వెళ్ళిన ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెత్లీ ఆ ప్రాంతంలోని పరిస్థితులను గురించి జాంబియా, టాంజానియా, జైర్ దేశాల అధినేతలతో వేర్వేరు సమావేశాలలో చర్చలు జరిపారు.

ఆఫ్రికాఖండంలో వలస రాజ్యతత్వవిరోధాలను, జాతివివక్ష నిరోధాలను విషయమై భారతప్రభుత్వం ఆఫ్రికా ప్రజలకు నిరంతరం మద్దతు యిస్తూనే వుంటుందని ఆయా దేశాల అధినేతలకు శ్రీ జెత్లీ హామీ యిచ్చారు. ఆఫ్రికాదేశాలకు భారత ఆర్థిక సహాయం గురించి కూడా శ్రీ జెత్లీ హామీ యిచ్చారు.

భారత్‌తో తమకుగల సంబంధాలను మరింత పటిష్టం చేసుకోవాలని కోరుతున్నట్లు ఆయాదేశాల నాయకులు శ్రీ జెత్లీకి తెలియజేశారు.

—:o:—

ఇరాన్ రాకుమారి వితరణ

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 26: ఇరాన్ రాజు సోదరి రాకుమారి ఆష్రఫ్‌పహ్లవీ నిన్న సమితి ప్రధాన కార్యదర్శికి 10 లక్షల డాలర్ల చెక్కును అందజేశారు.

సూడాన్, సాహెల్ ప్రాంతాల ఆర్థిక వ్యవస్థలను పునరుద్ధరించడానికి ఉద్దేశించిన కార్యక్రమాల కోసం ఈ మొత్తాన్ని అమె విరాళంగా యిచ్చారు.

బాలుడు దొరకలేదు

పేరు: పి. జి. ప్రసాద్. వయస్సు: సుమారు 4 ఆరుగులు. వయస్సు: 12 సం. ఎరుపు రంగు, బూ రంగు షేండ్, ఆరడుగుల తెల్ల గొడ్డాలు, తెలుపురంగు చెప్పులు ధరించివుండును. స్కూలుకు వెళ్ళిన బాలుడు 21.10.74 నుండి కనబడలేదు. ఈ బాలుని గురించి వివరములు తెలుపు వారికి తగిన బహుమానము ఇవ్వబడును.
ఎ. ఎస్. గోవింద అయ్యర్, నెం. 3, ధర్మరాజా గుడి వీధి, మూలై, మద్రాసు—7.

ప్రసాద్! నీవు ఎక్కడ ఉండినను తెలియచేయుము. ఇంటిలో అందరు బాధపడుతున్నారు.

పూర్తి అవుట్-డోర్‌లో నిర్మిస్తున్న తెలుగు చిత్రములో నటించుటకు ఉత్సాహవంతులయిన 20—30 సం. లోపు వయసు కలిగిన యువకులు కావలెను. స్త్రీ అర్థులు కలిగి నటించుటకు ఉత్సాహము కలవారు 2 యూనిట్స్ గల తమ సినిమాలో నటించుటకే తప్ప అడ్డమైనవి పంపవలెను. ప్రధానముగా ఏ విధమయిన సంప్రదింపులు జరుపుటకు వీలులేదు. ఫోటోలను త్రిప్పి పంపగోరు వారు 35 పైసలు స్టాంపులు పంపవలెను.
SREE PICTURES,
Durga Agraharam, VIJAYAWADA-2

సంపూర్ణ ఆరోగ్యం పొందండి!
నరముల బలహీనతకు, లుక్కదనమునకు, శీఘ్రస్కలనమునకు, ప్రత్యేక సుఖవ్యాధులకు చికిత్స చేయబడును.
పెండ్లిముందు-పెండ్లితర్వాతసంప్రదించండి
డా॥ రాయ్ గుప్త రోగముల నివారణ నిపుణులు
గాంధీనగర్, ఆలంకోల్‌టాకీస్ ఎదుట, విజయవాడ—3 ఫోన్: 74658.
సంప్రదింపు వేళలు: ఉ. 8 నుండి రాత్రి 9—30 వరకు
(ఆదివారం అన్ని రకాల పనిచేయును.)

యాభయి వత్తనం
లక్షల పంట

Padminijathi Sthree: Sculpture from Lepakshi Temple.
Courtesy: Andhra Pradesh Lalit Kala Akademi

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ
సంక్రాంతి స్పెషల్
ప్రతి సీరీసుకు
మొత్తము బహుమతుల విలువ
రు. 3,62,000
బహుమతుల మొత్తము 4639
1 మొదటి బహుమతి: రు. 1,00,000
కన్సోలేషన్ బహుమతులు: ఒక్కొక్కటి రు. 2,500
2 రెండవ బహుమతులు: ఒక్కొక్కటి రు. 10,000
కన్సోలేషన్ బహుమతులు: ఒక్కొక్కటి రు. 500
10 మూడవ బహుమతులు: ఒక్కొక్కటి రు 1,000
కన్సోలేషన్ బహుమతులు: ఒక్కొక్కటి రు 50
200 నాల్గవ బహుమతులు: ఒక్కొక్కటి రు. 100
కన్సోలేషన్ బహుమతులు: ఒక్కొక్కటి రు 10
4000 అదవ బహుమతులు: ఒక్కొక్కటి రు. 50
కన్సోలేషన్ బహుమతులు లేవు
కన్సోలేషన్ బహుమతులు పైన వివరించిన బహుమతులు పొందిన నెలల్ల ముందు, ఆ తర్వాతల నెలల్ల టికెట్లకు లభించును.
రెండవ డ్రా: జనవరి 12, 1975
టికెట్ ఖరీదు రు. 1/
బహుమతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గ్యారంటీ చేయబడినవి.
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీ
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
5-8-55, నాంపల్లి స్టేషన్‌రోడ్,
హైదరాబాద్-500001.

దసరా బంపర్ డ్రా ఈ రోజు
పద్మశ్రీ ఎన్. టి. రామారావు,
ఊర్వశి శారద
లక్కీ బహుమతి టిక్కెట్లు డ్రా తీయుదురు

ఆంధ్రప్రదేశ్
24-10-1974
జగపతి పిక్చర్స్ వారికి నమస్కారములు—>
మీ మంచి మనుషులు
చిత్రం చూశాం. ఒకసారికాదు ఎన్నిసార్లు చూసినా మళ్ళీమళ్ళీ కుటుంబ సమేతంగా చూడాలనిపిస్తోంది దీనికి కారణాలు—
బిగువైన కథ, బరువైన సన్నివేశాలు
శృతి మించని శృంగారం, మరువలేని మాటలు
మత్తెక్కించే పాటలు, ఒళ్ళు గగుర్పొడిచే పతాక సన్నివేశం
అన్నిటినీ మించి నటీనటుల నటన, సాంకేతిక నిపుణుల నైపుణ్యం—
అభివందనములతో
ఆంధ్రప్రేక్షకులు

మహారాజశ్రీ
జగపతి పిక్చర్స్
హబిబుల్లా రోడ్డు
మద్రాసు-17